APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 29 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 86 | పేజీలు : 12 | వెల : 5/-




## హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి : కిషన్

2 లో..



## గోవాలో శ్రీరాముడు!

- 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం
- ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆవిష్కరణ

**గోవా :** దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్తగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిక అనుబంధాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై

మిగతా 2వ పేజీలో..



### బెదిరింపులకు భారత్ లొంగదు

- మన రక్షణ కవచం సుదర్శన చక్రం
- ఉడిపి పర్యటనలో ప్రధాని మోదీ

2 లో..




## కో..అంటే కోకాపేట.. కోట్లల్లో ఎకరం..

- తాజాగా ఎకరం రూ.151 కోట్లకు అమ్మకం
- నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలీస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్లు ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలీస్ దగ్గర ఉన్న

మిగతా 2వ పేజీలో..



## పల్లెటూర్‌కు సీఎం రేవంత్

- పంచాయతీ ఎన్నికలపై ముఖ్యమంత్రి ఫోకస్
- 1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సీఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్

మిగతా 2వ పేజీలో..

# ఇక అడ్డులేదు!

## పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్

- ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ
- తామే ఎన్నికలు నిర్వహించాలని.. స్టే ఎలా విధిస్తాం
- పిటీషనర్‌ను ప్రశ్నించిన హైకోర్టు ధర్మాసనం

**హైదరాబాద్ - నీలగిరివార్త:**
పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ



ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో

మిగతా 2వ పేజీలో..

### జోగుగూడెంలో సర్పంచ్ సీటువేలం

- 20లక్షలకు దక్కించుకున్న వ్యక్తి
- ఆంజనేయ ఆలయానికి వినియోగిస్తామని వెల్లడి
- వేలంలో ఏడుగురు పోటీ

2 లో..



## జనవరి 1న జనాల్లోకి!

- సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం
- జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం
- ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ

**రాయపూర్ :**
మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్య ప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు,

మిగతా 2వ పేజీలో..

## కేసీఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

- ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు
- సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం
- ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి
- బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్



దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని

మిగతా 2వ పేజీలో..

## బీసీలతో కాంగ్రెస్ చెలగాటం

- 42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం
- కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ
- బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శ

**హనుమకొండ- నీలగిరివార్త :**
బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై



బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే

మిగతా 2వ పేజీలో..

## థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

### అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక ప్రకటన

**వాషింగ్టన్ :**
అమెరికా అధ్యక్ష భవనం శ్వేత సౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలస



దారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్

మిగతా 2వ పేజీలో..

## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు.. అన్నం మంచిగా పెట్టండి!

- పురుగుల అన్నం లేకుండా కాపాడండి
- ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు



జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ,

మిగతా 2వ పేజీలో..



### కామారెడ్డిలో కవిత రైల్‌రోకో

- బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- కాళేశ్వరంతో నిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

2 లో..

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజధానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన



**అమరావతి :**
రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు,

మిగతా 2వ పేజీలో..

# జోగుగూడెంలో సర్పంచ్ పదవికి వేలం

- 20లక్షలకు దక్కించుకున్న వ్యక్తి
- ఆంజనేయ ఆలయానికి వినియోగిస్తామని వెల్లడి



ఖమ్మం- నీలగిరివార్త : తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచి పదవి దక్కించుకోవడం కోసం పలు పురు నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. పలుచోట్ల వేలం పాటలు సాగుతున్నాయి. గ్రామపంచాయితీ అభివృద్ధి కోసం అంటూ గ్రామ పెద్దలు ధరలు నిర్ణయిస్తున్నారు. ఈ క్రమంలోనే పలు చోట్ల ఆ పదవిని బహిరంగ వేలం వేస్తున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జోగుగూడెం పంచాయతీ సర్పంచి పదవిని బహిరంగ వేలం వేశారు. వేలంలో ఏడుగురు అభ్యర్థులు పోటీపడగా.. వారిలో అత్యధికంగా ఒకరు రూ.20లక్షలకు సర్పంచి పదవిని దక్కించుకున్నారు. గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి వేలంలో వచ్చిన నగదు ఖర్చు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పూర్తిగా గిరిజన గ్రామమైన జోగుగూడెంలో 1350 మంది జనాభా ఉండగా. 800 మంది ఓటర్లు ఉన్నారు. రెండో దశలో ఈగ్రామంలో పోలింగ్ జరగనుంది. ఈనెల 30 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. సర్పంచి పదవికి వేలం పాట అనంతరం గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు.

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

మొదటిపేజీ తరువాయి..

బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు. రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుం డా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయో జనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి. రైతులు దేశానికి పౌష్టి కాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంట లకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి. కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి. గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి. ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం ఆమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా రు. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏదాదిన్నరలో ఏపీ ప్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుందన్నారు.

# హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి : కిషన్ రెడ్డి



హైదరాబాద్- నీలగిరివార్త : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని, వచ్చే ఫిబ్రవరిలోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

# అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



హైదరాబాద్- నీలగిరివార్త : రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులను మార్గనిర్దేశం చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు గట్టిగానే తెలుపుతామని మంత్రి తుమ్మల హెచ్చరించారు.

# కామారెడ్డిలో కవిత రైల్‌రోకో

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్
- అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- కామారెడ్డి పర్యటనలో కవిత డిమాండ్



కామారెడ్డి- నీలగిరివార్త : కామారెడ్డిలో తెలంగాణ జాగృ తి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శుక్రవారంకామారెడ్డిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు.

# బెదిరింపులకు ఆధునిక భారత్ లొంగదు

- మన రక్షణ కవచం సుదర్శన చక్రం
- ఉడిపి పర్యటనలో ప్రధాని మోదీ



బెంగళూరు : ఆధునిక భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుందని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన హితాయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశం అన్నారు.

# కోట్లల్లో ఎకరం..

మొదటిపేజీ తరువాయి..

ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డ్ సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది. రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊంఎఎ .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ప్లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊంఎఎ అధికారులు తెలిపారు. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది హెచ్ఎండీఏ. డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ప్లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్లకు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ.

# కేసీఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

మొదటిపేజీ తరువాయి..

అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్ల దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కొట్లాట రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్లీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం మునిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డ పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్లి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశారని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టిన్నన్ని రోజులు ఇండియా ముందుకు పోదని వ్యాఖ్యలు చేశారు.

# బీసీలతో కాంగ్రెస్ చెలగాటం

మొదటిపేజీ తరువాయి..

సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్పర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై గ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుంటామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలు కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. అమెరికా సాం కేతికంగా ముందుకెళ్తున్న ప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానాలు, కొన్ని ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థి తులను దెబ్బతీస్తోంది. అం దుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపిస్తామన్నారు. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మనుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్లను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు.

# పల్లెటూర్‌కు సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

ఇలావుంది. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

# ఇక అడ్డులేదు!

మొదటిపేజీ తరువాయి..

తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాస నం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికె టెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సర్కెట్‌గిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# గోవాలో శ్రీరాముడు!

మొదటిపేజీ తరువాయి..

ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళాకారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్తగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మణ్ వైష్ణవ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్తగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్ధాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొంది.

# జనవరి 1న జనాల్లోకి!

మొదటిపేజీ తరువాయి..

హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

మొదటిపేజీ తరువాయి..

బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పాలతో నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

## మండలంలో క్లస్టర్ వైజ్ గా ఆరు నామినేషన్ సెంటర్లు ఏర్పాటు



**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:**

**నవంబర్ 28**

మునగాల: సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని, అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నామని ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ అన్నారు. ఎన్నికల నిర్వహణపై శుక్రవారం ఎంపీడీవోను వివరాలు కోరగా వారు మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో 2వ విడత వచ్చే నెల 14న జరిగే ఎన్నికలకు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఖరారు చేసినట్లు తెలిపారు. ఈనెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు తమ నామినేషన్లను క్లస్టర్ల వారీగా కేటాయించిన గ్రామపంచాయతీ కేంద్రాలలో సమర్పించాలని సూచించారు. మునగాల క్లస్టర్ లో మునగాల, నారాయ ణగూడెం, కలకోవ,తాడువాయి, నేలమర్రి క్లస్టర్ లో నేలమర్రి, ఈదుల వాగు తండా, వెంకట్రాంపురం, మాధవరం, గణపవరం క్లస్టర్ లో, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, బరాఖాత్ గూడెం, కస్టర్లు లో ముకుందాపురం, కృష్ణానగర్, ఆకుపాముల క్లస్టర్ లో ఆకుపాముల, కోదండరామాపురం, నరసింహపురం, రేపాల క్లస్టర్ లో రేపాల, సీతానగరం, నరసింహులగూడెం, జగన్నాధపురం, విజయరాఘవపురం,లుగా నిర్ధారిం చారు. సర్పంచ్ స్థానాలకు, వార్డు స్థానాలకు క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్లను ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని వివరించారు. సర్పంచ్ కు డిపాజిట్ రుసుము ఓసి వర్గానికి చెందినవారు 2వేల రూపాయలు, ఎస్సీ, ఎస్టీ బీసీలు 1 వెయ్యి రూపాయలు, వార్డు సభ్యునికి ఓసి వర్గానికి 500 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు 250 రూపాయలు నగదు రూపకంగా చెల్లించాలని తెలిపారు.

# రామారెడ్డి మండలం అన్నారం గ్రామ పంచాయితీ కార్యాలయం లో నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రామారెడ్డి మండలం అన్నారం గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. 2 వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలం అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ లో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమా లత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ బాలాగోని రాజా గౌడ్, వారితోపాటు రెడ్డి సంఘం మండల ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, బండి బాబా గౌడ్, వెంకటస్వామి గౌడ్, స్వామి గౌడ్, రాము గౌడ్, సూరమ్ శ్రీధర్, ధనరాజ్, మెరుపుల గణేష్, కాషాగౌని శ్రీనివాస్, భూషణం, స్వామి ముదిరాజ్, చల్మెడ బాబు లు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాగిరెడ్డి, సురేందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎల్లం రెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్, బాలు సంతోష్ తతిదారులు పాల్గొన్నారు.





# కేంద్ర నిధులకోసమే పంచాయతీ ఎన్నికలు...!

## బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## బాస సత్యనారాయణ

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వ హిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ పేర్కొ న్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మం డల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా నగర్ లో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లా డుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం గమనించాలని అన్నారు.ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలో చించాలని అన్నారు. కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని, గ్రామాల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్, తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు, వీధి లైట్లు సహా ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, కందకాల తవ్వ కాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతు



న్నాయని పేర్కొన్నారు.ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మా ణానికి వినియోగిస్తున్నారని తెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు, పారిశ్రా మికవేత్తలను కలిసి సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభు త్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20 వేల బ్రాండెడ్ సైకిళ్లను అందించారని తెలి పారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు, పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రు లకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరి కరాలు అందించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు. ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేల కు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం లో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సంద ర్భాలు మనం చూస్తున్నామని అన్నారు. అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి చాడ అనితా రెడ్డి, జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, బుర్ర శ్రీనివాస్, రామిడి మహేందర్ రెడ్డి, బండి స్వామి,ఉప్పునూటి సాగర్, జంగ సునీల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఆగదు

## ఏపూరి రాజు మాదిగ

## ఎంఎస్పి, జిల్లాఅధికార ప్రతినిధి , మాట్లాడుతూ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**నవంబర్ 28**

మునగాల:చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ పోలీసుల చిత్రహింసల వల్ల మృతి చెందిన మాదిగ బిడ్డ కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవ రకు అలాగే ఈ చర్యకు పాల్పడ్డ పోలీస్ అధికారులు వెంటనే విధుల నుంచి తొల గించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ కార్య చరణకై ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్యకా ర్యకర్తల సమావేశం.. శనివారం ఉదయం 11 గంటలకు స్థలం :-జి.వి.వి.గార్డెన్ ,అయ్యప్ప టెంపుల్ ఎదురుగా సూర్యాపేట లో జరుగుతుంది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా :- " పద్మశ్రీ " మంద కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు విచ్చేస్తున్నారు కాబట్టి కోదాడ నియో జకవర్గంలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయ కులతో పాటు కార్యకర్తలు సకాలంలో హాజరు కాగలరని తెలియజేస్తూ,గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు రేపు ఉదయం 10 గం కర్ల రాజేష్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించడం తోపాటు నిజనిర్ధారణ చేయడానికి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, గారి ఆధ్వర్యంలో ఎంఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వీరేశం, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక జయకర్ ల తోపాటు



న్యాయవాద బృందం విచ్చేయడం జరుగుతున్నదని తెలియజేశారు, ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొం డపల్లి ఆంజనేయులు మాదిగ, యలమర్తి రాము మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాత కోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ ఉపాధ్యక్షులు సోమపంగు సురేష్, ఎమ్మార్పీఎస్ పట్టా నాయకులు రాయల గోపి, బొర్ర ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ని పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లంపేట్ వాసులు కృష్ణ చారి కి రూ. 60000 రూపాయలు,129 డివిజన్ షాపూర్ నగర్ వాసులు హన్మంత్ రావు కి 52,500, డి. పోచంపల్లి వాసులు అబ్దుల్ ఖాదర్ కి రూ 31500,నిజాంపేట్ వాసులు పి,కీర్తి కి 20000,132 డివిజన్ జీడిమెట్ల వాసులు సి ఎచ్ సంతోష్ కుమార్ గారికి 26000,ప్రగతినగర్ వాసులు సీత రత్నం కి 60000,మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి



ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ్ రెడ్డి, పండరి రావు, గణేష్, బల్ రెడ్డి, మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎక్ మామిడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన

## మా శారద హాస్పిటల్ డైరెక్టర్

## డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

మా శారద హాస్పిటల్ వికారాబాద్ వారి సౌజన్యంతో ఎకమామిడి గ్రామంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఉచిత మెడికల్ క్యాంపు తో పాటు గ్రామంలోని ప్రజలకు బిపి షుగర్ ఒళ్ళు నొప్పులకు తదితర రోగులకు టెస్టు లు చేసి తగిన మందులు ఇవ్వడం జరి గింది. డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ మాట్లా డుతూ. ఎక్మామిడి గ్రామంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బిపి షుగర్లు పరీక్షలు చేయించి మందులు ఇవ్వడం జరిగిందని పేర్కొ న్నారు అదేవిధంగా గ్రామాలలో తెలిసి తెలియక రోగాల బారిన పడుతున్న ప్రజ లకు అవగాహన లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు దీనిపై దృష్టితో ఈరోజు ఎకమామిడి గ్రామంలో 250 పైచిలుక ఓపీలు రావ డంలో అందులో ఎక్కువగా బిపి షుగర్ మోకాళ్ల నొప్పుల వంటి వ్యాధులతో రావడం జరిగిందని పేర్కొన్నారు మనిషికి ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే తగిన హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకొని రోగాన్ని నయం చేసుకోవాలని పేర్కొన్నారు ఈ క్యాంపులో. ఈ క్యాంపులో ఉచితంగా వైద్య పరీక్షలు మందులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు బీపీ షుగరు ముఖాల నొప్పులు గైనకాలజిస్ట్ ఓపి



కడుపునొప్పి తలనొప్పి గొంతు నొప్పి జలుబు దగ్గు ఇతర ఆరోగ్య సమస్యలపై టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు పొగాకుకు మద్యనికి అలవాటు పడి తన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనిపై గ్రామంలోని పెద్దలు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ. మాజీ ఎంపీటీసీ వడ్ల పురుషోత్తం చారి, మాజీ సర్పంచ్ మర్పల్లి దేవయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారం లో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు అయిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్



గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యూ జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యూ జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్,ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# నాలా ఆక్రమణపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు

**హైడ్రా ప్రయోగం లను చూసి కూడా శ్రీ చైతన్య కళాశాల బరితెగింపు వెనుక 'మతలబు' ఏమిటి**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదిన గూడ ప్రాంతంలో ఐదు ప్రధాన చెరువులను కలిపే అత్యంత కీలకమైన గొలుసు కట్టు నాలా ఆక్రమణ పెను సంచలనం సృష్టిస్తోంది. స్థానిక శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండానే, పట్టపగలు ఈ జీవనాలా రూపురేఖలు మార్చివేసి, దారి మళ్లించి, శాశ్వత బాక్స్ డ్రైన్‌ను నిర్మించినా, అడ్డుకోవాల్సిన ప్రభుత్వ మూడు శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారూ అంతే కాకుండా నాలా కబ్జాపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు నవంబర్ 14, 2025న తనిఖీ నిర్వహించి, శ్రీ చైతన్య యాజమాన్యం నాలాను ఆక్రమించి, మట్టి వ్యర్థాలతో పూడ్చివేసినట్లు ధృవీకరించారు. దీనిపై ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవంబర్ 15న తక్షణ చర్యల కోసం జీహెచ్ఎంసీ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మరియు శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌కు అధికారిక లేఖలు అందజేశారు. లేఖలో ఆక్రమణలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ ని కోరడం జరిగిందని నాలాలో వ్యర్థాలు వేయడాన్ని నిలిపివేసి, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ కు లేఖ రాసిన ఇరిగేషన్ అధికారులు ఈ ఆదేశాలన్నీ లోకాయుక్త ఇచ్చిన ఆదేశాల మేరకు తప్పనిసరని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు. కబ్జా పై అధికారుల పాత్ర కొట్టొచ్చినట్లు ఉంది అని తేట తెల్లం అవుతుంది. కొన్ని సంవత్సరాలుగా క్రీడా మైదానం కోసం పనులు మొదలుపెట్టిన యాజమాన్యం, నాలాను లోలోపల కబ్జా చేసి, దాని దారి మార్చి, బాక్స్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన విషయం స్థానిక అధికారులకు తెలియకుండా ఉందా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఐదు చెరువుల అనుసంధాన మార్గాన్ని దారి మళ్లించి, పూడ్చివేసి, బాక్స్ డ్రైన్ నిర్మించాలంటే... స్థానిక అధికారుల సహకారం మరియు పాత్ర లేకుండా సాధ్యపడే పని కాదు, అని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇంతటి భారీ అక్రమ నిర్మాణం పట్టపగలు జరుగుతున్నా, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం వెనుక అధికారుల అండదండలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని వారు స్పష్టం చేస్తున్నారు. చర్యల జాప్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇరిగేషన్ అధికారులు లేఖ అందించి రోజులు గడుస్తున్నా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టడంలో ఆలస్యం వహిస్తుండటంపై స్థానికులకు తీవ్ర అనుమానాలు కలుగు




తున్నాయి. అధికారులు ఉద్దేశ పూర్వకంగానే జాప్యం చేస్తున్నారని, ఈ నాలా ఆక్రమణ వెనుక వారి పాత్ర కూడా ఉందనేందుకే ఈ నిష్క్రియత అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల నాలాను పూర్తిగా పూడ్చివేసిన కాలేజ్ యాజమాన్యం. ప్రభుత్వం ఒక పక్క చెరువులు, నాళాలను ఆక్రమణలకి గురి కాకుండా హైడ్రా ను ను ఏర్పాటు చేసి అద్భుతమైన ఫలితాలను చూపిస్తుంటే, అధికారుల పని తీరు ఇలా ఉందని అధికారులు ఇకనైనా జాప్యం విడనాడి, లోకాయుక్త ఆదేశాల మేరకు తక్షణమే నాలా ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాలాను పూర్వస్థితికి తీసుకురావాలని స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి వినాశనానికి కారకులైన కబ్జాదారులపై, వారికి వంత పాడిన అధికారులపై కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

# అట్టడుగు వర్గాల ఆశా'జ్యోతి. జ్యోతి రావుపూలే

**సిపిఎం మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం షాపూర్ నగర్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ మాట్లాడుతూ పూలే.1827 ఏప్రిల్ 11న జన్మించి,1890 నవంబర్28న మరణించాడని అన్నారు. పూలే కాలం నాటికి శూద్ర, అతిశూద్రులుగా పిలవబడుతున్న కింది వర్గాల వారి జీవితాల్లో ఉన్నదంతా చీకటే. వాళ్ల ముందున్నది ఏ దారీ తెలియని కీకారణ్యమే. ఆ చీకట్లోనే,ఆ అడవిలోనే చేతిలో విద్య అనే జ్యోతిని పెట్టుకుని భవిష్యత్తరాలకోసం కొత్తదారిని నిర్మించాడని అన్నారు. పూలే.తరువాత అంబేద్కర్ అదే దారిలో నడిచాడు.పూలే ఆశయాలను రాజ్యాంగబద్ధం చేసి ఈ దేశంలో తరతరాలుగా అణిచివేతలో ఉన్న ప్రజలకు అన్ని రకాల హక్కులను ప్రసాదించగలిగాడని ఆయన అన్నారు. ఇన్ని రకాల చట్టాలు,రాజ్యాంగ రక్షణలు ఉన్న ఈ అత్యాధునిక కాలంలోనే స్త్రీలు హింసనూ, వివక్షను అనుభవిస్తుంటే పూలే కాలం నాటికి వాళ్ల పరిస్థితి ఎంతగా దిగజారిపోయి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. స్త్రీలు చదువుకోవటాన్ని ధర్మశాస్త్రాలు ఒప్పుకోవని, వారు చదువుకుంటే సమాజానికి కీడు దాపురిస్తుందని ఆనాటి పండితులు ప్రచారం చేసేవారు. అమాయకులైన ప్రజలు నమ్మేవారు. స్త్రీలతో పాటు శూద్రుల,అతిశూద్రుల పరిస్థితి కూడా ఇదే. చదువు లేకపోవటంవల్లనే పైన ఉన్న వర్గాలు ఈ ప్రజలను మోసం చేస్తున్నాయన్న సంగతిని తన జీవితానుభవాల ద్వారా పూలే గుర్తించాడు. అందుకే వారికి చదువు చెప్పి వాళ్లను చైతన్యం చేయాలనుకున్నాడు. ఈ దేశంలో చదువొక్కటే జీవితాలను మారుస్తుందని నమ్మిన మొట్ట మొదటి సంస్కర్త మహాత్మా పూలే. చదువుకు, జ్ఞానానికి ఉన్న సంబంధాన్ని ఆయన గుర్తించాడు. అందరితోపాటు తన చదువు విషయంలోనూ బ్రాహ్మణవర్గం ఎట్లా కుట్రలు చేసిందో ఆయనకు తెలుసుకున్నారు అందుకే బ్రాహ్మణ వర్గం ఒకటే ఉన్నతంగా జీవిస్తూ మిగిలిన వర్గాలు అణగారిపోవటానికి దారితీస్తున్న ఇతర కారణాల గురించి ఆలోచించాడు కుటుంబం మారాలంటే స్త్రీ చదువు కోవా లని భావించిన పూలే 1848లో మొట్ట మొదటి అతిశూద్ర బాలికల పాఠశాల ప్రారంభించాడు. ఆ రోజుల్లో ఆడవాళ్లు చదువుకోవడం నిషిద్ధం కాబట్టి మహిళా ఉపాధ్యాయులు అందుబాటులో లేరు. ఈ కారణంగా మొదట తన భార్య సావిత్రిభాయికి చదువు నేర్పి ఆమెతో ఆడపిల్లలకు చదువు చెప్పించాడు. ఆ రకంగా ఈ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రీభాయి పూలే నిలిచిందినిజానికి ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రీ భాయి పేరు మీద జరగాలి. కానీ, అగ్రవర్ణ భావజాలం గల మన నాయ కులు ఆమె సేవలను గుర్తించలేదు. ఇలాంటి కుట్రలు స్వయంగా ఆమె కార్యరంగంలో ఉన్నప్పుడు కూడా చేసారు. ఆమె చదువు చెప్పటానికి పాఠశాలకు వెళ్తుంటే ఓర్వలేని పండితులు ఆమె మీద పేడనీళ్లు చల్లి తిట్టేవారు, చంపుతామని బెదిరించేవారు. అయినా జ్యోతిరావు పూలే దంపతులు పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి పూలే వర్ధంతి సందర్భంగా అందరికీ విద్యా అవకాశాలు కల్పించాలని పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పసుల అంజయ్య దేవదానం. కరుణాకర్ శీను. యాదవ రెడ్డి నర్సింలు. మల్లారెడ్డి సాధులు. భాష. వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్పర్ బోర్డును నిర్వీర్యం చేయటం తగదు

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సుదీర్ఘ పోరాటాల ద్వారా కార్మికులు హెల్పర్ బోర్డు సాధించుకోవడం జరిగిందని,దాన్ని నిర్వీర్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూడటం సరైనది కాదని,దీని ప్రభావం రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్థానిక ఎన్నికలపై ఉంటుందని తక్షణమే జీవో నెంబర్ 12 సవరించాలని టి ఎన్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో చలో కలెక్టరేట్ కార్యక్రమానికి బయలుదేరిన నిర్మాణ కార్మికులతో ( ఐక్య కార్మిక సంఘాలు పిలుపు సందర్భంగా) కార్మికుల ఉద్దేశించి శీతల రోషపతి మాట్లాడుతూ హెల్పర్ బోర్డు ద్వారా లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని, సహజ మరణానికి రెండు లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలు పెంచాలని,ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 6 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలు పెంచాలని,హెల్పర్ బోర్డులో సభ్యుల పిల్లల వివాహానికి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ను తక్షణమే రద్దు చేయాలని కోరారు.ఫణిగిరి సీతారామచంద్ర రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లని అర్హులైన కార్మికులకు పంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,లక్ష్మి, రాము,రెడ్డి,పద్మ,అజార్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**



చదువుకున్న కూడా అన్యాయాని ఎదురించి మాట్లాడకపోతే అది చదువుకున్నట్లు కాదు అన్ని చెప్పిన మహాత్మ జ్యోతి రావు పూలే.కె. యేసు రత్నం సిపిఐ రాష్ట్ర నాయకులు అన్నారు.జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహనికి పువ్వుల మాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుక పడ్డ తరగతిలో పుట్టి చదువు కుంటానే బ్రతుకు అన్ని నమ్మి తను చదువుకుని ప్రపంచాన్నికి చదువు నెరిపిన మేధావి, మహాత్మా జ్యోతిరావు పూలే అన్ని తెలియజేశారు. మహిళలు కేవలం పిల్లలు కనే మిషన్ లాగా చూసే సమాజంలో తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి తద్వార్య పేద మహిళలకు చదువు నేర్పిన మహా మేధావి పూలే అన్ని అన్నారు. సావిత్రి బాయి పూలే ద్వారా మహిళకు చదువు చేపించి నిజమైన చదువుల తల్లిగా నీరిపించిన్న వ్యక్తి పూలే అన్ని తెలియదు జేశారు అన్ని అన్నారు. కనుక జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పటుపడాలి అన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, రమణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలందరూ ఎన్నికల నిబంధనలను పాటించాలి -ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 28**



మునగాల: ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, అన్నారు. శుక్రవారం మునగాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలందరూ ఎన్నికల నియమావళి పాటించాలని,సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ రాజకీయంగా గాని విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, ప్రతి ఒక్కరూ పోలీస్ అధికారులకు సహకరించాలని ఈసందర్భంగా ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మండల ప్రజలను కోరారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థిని దేశగాని నాగమ్మ యాదగిరి గెలిపించండి

**సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబరు 28**

మునగాల:మండలపరిధిలోని తాడువాయి గ్రామపంచాయతీ కి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి దేశగాని నాగమ్మ యాదగిరి, ని గెలిపించాలని, సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు పార్టీ కార్యకర్తలను ప్రజలను కోరినారు,శుక్రవారం తాడువాయి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామశాఖ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ, ఈగ్రామంలో సిపిఎం పార్టీ నాయకత్వన అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన ఘనత ఎర్రజెండాకే ఉన్నదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక ఎన్నికలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి దేశగాని నాగమ్మ యాదగిరిని అభినందిస్తూ ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసినారు.ఈసమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, పార్టీ నాయకులు గోపిని రామ్ రెడ్డి, మాతంగి వెంకన్న, శాఖకార్యదర్శి ఎన్ మనోజ్, సిపిఎం పార్టీనాయకులు జె శ్రీను, కె నాగయ్య, కె శేషయ్య, ఎం వెంకన్న, ఎం విజయ్, పుల్లయ్య, బి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాలను పరిశీలిస్తున్న డిప్యూటీ జడ్పీ సీఈవో బి శిరీష

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 28**

మునగాల: గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మునగాల ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జడ్పిసిఓ బి శిరీషమాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులకు,ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు,ఈ కార్యక్రమంలో మునగాల ఎంపీడీవో కే రమేష్ దీన్ దయాల్, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ టి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూర్,నవంబర్28 నీలగిరివార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం పెద్దేముల్, యాలాల్ మండ లాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నామినేషన్ల కు సంబంధించి ప్రక్రియను క్లస్టర్ల వారిగా కేంద్రాలను పరిశీలించారు. పెద్దేముల్ మండలం మన్సాన్ పల్లి, మంబాపూర్, కందనెల్లి,యాలాల్ మండలం కోకట్ క్లస్టర్ లో క్లస్టర్ లలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. అవసరానికి అనుగుణంగా సిబ్బందిని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా అభ్యర్థులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటి కప్పుడు తీసుకోవాలన్నారు. గ్రామపంచా యతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయా లకు సంబంధించి బ్యాంకు ఖాతలు ఉం డాలని ఆయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణం గానే ఖర్చులు పెట్టాలనే విషయము అభ్య ర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయ న అధికారులకు సూచించారు. నామినషన్ల కేంద్రాల పరిశీలనలో ఎంపీడీఓలు రతన్ సింగ్, శ్రీనిజ, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ కేంద్రాన్ని పరిశీలన చేస్తున్న కలెక్టర్

# శ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి శివాలయం గుడి వద్ద ఆగం పాండు, షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్ లో కూన సంజయ్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కి శ్రీ అయ్యప్ప స్వాములు భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ , చెన్నారెడ్డి , షాకీర్ , గార్లతో పాటు అయ్యప్ప స్వాములు , భక్తులు, తదితరులు పాల్గొన్నారు..



# బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతి రావు ఫూలే వర్ధంతి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బేరీ రామచంద్ర యాదవ్. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గురించి విశదీకరించి మాట్లాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రకే కాకుండా భారత దేశంలో కూడా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరికీ విద్య నేర్చుకోవాలని విద్యతో జ్ఞానం వస్తుందని ప్రపంచ జ్ఞానం సంపాదించిన తర్వాత జీవితమే మార్పు మారిపోతుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది.,అగ్రవర్ణ జాతులవారు శూద్ర జాతిని విద్యకు దూరంగా ఉంచడమే కాకుండా ఎన్నో అన్యాయాలు చేయడం మహాత్మ ..తన స్నేహితుని పెళ్లిలో పాల్గొన్నందుకు అగ్రవర్ణాల వాళ్ళు బయటికి తోసేయ్యటం ఆ అవమానం భరించలేక నిమ్న జాతులైన పేద వర్గాలకు విద్య అత్యవసరమని, భావించి ,మహిళలకు కూడా విద్య అవసరమని విద్య తోనే అన్ని విధాల న్యాయం జరుగుతుందని తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి సమాజానికి మేలు చేయాలని అదే రకంగా స్త్రీలకు కూడా విద్య అవసరం కాబట్టి పురుషులు స్త్రీలకు విద్య నేర్పడం భావ్యం కాదేమో అని భార్యకు ప్రోత్సహించి సావిత్రి పూలే ద్వారా స్త్రీలకు కూడా విద్యాబోధన చేయడం జరిగింది హరిజనవాడల్లో ఎస్సీ లకు విద్యా బోధన చేయటానికి స్త్రీలకు సావిత్రిబాయి పూలే పురుషులకు మహాత్మా పూలే విద్య బోధన చేయడం గొప్ప విశేషమైన సందర్భం ఆ కాలంలో. విద్యకు నోచుకోని జనాలను ప్రోత్సహిస్తూ విద్య నేర్పించడం జరిగింది మహాత్మ పూలే సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలకు గురి అయి కూడా పట్టువిడ విడవకుండా పేద వర్గాలకు విద్య బోధించడం స్త్రీలకు పాఠశాలలు పేదలకు అనేక పాఠశాలలు నెలకొల్పడం జరిగింది మహాత్మ పూలే అడుగుజాడల్లో నేటి యువత కూడా సమాజాన్ని మార్చే క్రమంలో సేవ చేస్తూ విద్యను ప్రదానంగా ప్రోత్సహించాలని కోరడం జరుగుతుంది అంబేద్కర్ గురువు అయిన మహాత్మ పూలే అనేక సంస్కరణలను తీసుకొని రావడం సమాజ సేవ చేయడం జరిగింది పేదలకు కూడా ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలో ఉన్న పేదల గురించి ఎన్నో పోరాటాలు చేయడమే కాకుండా అన్ని విధాల పేదలకు సాయం చేయడం జరిగింది. ఆఖరిగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్య ముఖ్య అవసరమని కేవలం ఉద్యోగం కోసమే కాకుండా వ్యాపారం ఉపాధి లాంటి అవసరాలకు కూడా విద్య మార్గం చూపెట్టగల దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు విద్య తమ పిల్లలకు నేర్పించాలని కోరడం జరిగింది . ఈ సందర్భం ను పురస్కరించుకొని ఆర్కే సాయన్న కూడా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారిని స్మరించుకుంటూ సమాజ సంస్కర్త పేద బడుగు ప్రజల పట్ల ఉన్న ఆయన ప్రేమ త్యాగం గొప్పదని సావిత్రిబాయి పూలే చేసిన సేవలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ నేటి యువత కూడా అదే మార్గంలో సమాజాన్ని తీర్చిదిద్దాలని అభివృద్ధి మార్గంలో పరిమిత చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, కార్యదర్శి బట్రాజు సాయినాథ్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# "దీక్షా దివాస్" కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

దీక్షా దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ గారు చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ రని అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసేలా ఈ దీక్ష దివాస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి

**ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు**

**నిర్భయంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ అధికారులకు దిశానిర్దేశం**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈరోజు జిల్లాలోని పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మూడు దశల్లో జరగనున్న ఎన్నికల ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు మరియు బందోబస్తుపై అధికారులకు ఆమె స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 582 గ్రామాలలోని 608 పోలింగ్ లొకేషన్ లలో ఉన్న 4956 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు జరుగుతాయి అని, ఈ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఎస్పీ సూచించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున,నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, డబ్బు రవాణా జరిగే ఆస్కారం ఉన్నందున తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్.ఎస్.టి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ లొకేషన్లను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించాలని, నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. జిల్లాలో శాంతికి విఘాతం కలిగించే పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎలక్షన్ సస్పెక్ట్స్ మరియు అనుమానితులను గుర్తించి వారిని ముందుగానే బైండోవర్ చేయాలని ఆదేశించారు. అలాగే, గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుండి వెంటనే ఆయుధాలను డిపాజిట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ పరిధిలోని ప్రతి పోలింగ్ లొకేషన్ను స్వయంగా సందర్శించి భద్రతా పరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ సిబ్బందితో, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో పోలీస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించడమే పోలీస్ శాఖ అంతిమ లక్ష్యమని ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డిటిసి డిఎస్పి శ్రీనివాస్ , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య , పరిగి డిఎస్పి శ్రీనివాస్ ,జిల్లా లోని పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# చించల్పేట్ మాజీ సర్పంచ్ కాలే శ్రీనివాస్ అకాల మరణం

**మంచి మిత్రుడుని కోల్పోయాం**

**నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**

చించల్పేట్ గ్రామానికి చెందిన కాలే శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమైన విషయమని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్ తెలిపారు. గ్రామంలోని ప్రజలతో ఎంతో సన్నిహితంగా ఉంటూ మండల నాయకులతో ఎంతో అభిమానంతో ఉన్న మిత్రుడిని కోల్పోవడం ఎంతో బాధగా ఉందని ఆయన హఠాత్ మరణించాడని తెలపడానికి ఎంతో చింతిస్తున్నామని పేర్కొన్నారు వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని పేర్కొని శ్రీనివాస్. ప్రార్థివ దేహానికి నివాళులర్పించారు.



# లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను పొడిగించి త్వరగా పూర్తి చేయాలి

**పలు సమస్యల పై జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందించిన బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, రవికుమార్ యాదవ్..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు పొడిగించి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని, అంజయ్య నగర్ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి, శుభ్రం చేసి, కనీస వసతులు కల్పించాలని కోరుతూ వెస్ట్ జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలో రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికి నీళ్ళు అధికంగా చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, ఈ సమస్య పరిష్కారానికి రైల్వే బ్రిడ్జి పై సాంటా స్కూల్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు 124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసారనీ, కానీ పెరుగుతున్న జనాభా మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రయోజనార్థం కొరకు గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు రోడ్ విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అలాగే భవిష్యత్తులో మరింతగా పెరగబోయే జనాభా, మరియు నిర్మాణాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు, గతంలో 2002 లో హిందూ,ముస్లిం , క్రిస్టియన్లకు కలిపి స్మశాన వాటికకు 5 ఎకరముల భూమిని కేటాయించారని, సరైన సౌకర్యాలు లేక పోవడంతో స్మశాన వాటికకు వెళ్ళడానికి సరైన మార్గం లేక, అలాగే వర్షాకాలంలో నీరు పోయే దారి రాంకీ వారు ఆక్రమించడంతో చేసేది లేక బురద నీటిలోనే ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు, గతంలో కాలనీ వాసులు కోర్టును సంప్రదించగా హద్దులు ఏర్పాటు చేసి కాలనీ వారికి అప్పగించాలని తీర్పు ఇచ్చిన అధికారులు నుండి సరైన స్పందన లేదని ఇకనైనా స్పందించి, ఆక్రమణలను తొలగించి , హద్దులు ఏర్పాటు చేసి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్తు దహన ప్రక్రియలకు అవసరమయ్యే ఏర్పాట్లు, కనీస వసతులు కల్పించి తక్షణమే స్మశాన వాటికను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరామని, జోనల్ కమిషనర్ హేమంత్ సానుకూలంగా స్పందిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రవి నాయక్, మన్యం కొండ సాగర్, ఆత్మారామ్, బీజేవైం అధ్యక్షులు మహేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తుమ్మ సౌజన్య కుమారికి రెండు లక్షల రూపాయల ఎల్ వో సి ని అందజేసిన

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ, ఉమామహేశ్వరి కాలనీలో నివాసం ఉంటున్న తుమ్మ సౌజన్య కుమారి గత కొన్ని రోజుల నుండి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు మెరుగైన శాస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో బాధితురాలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలసిన అడిగిన వెంటనే శుక్రవారం రెండు లక్షల రూపాయల లోకల్ మంజూరు చేపించి లబ్ధిరాలుకు అందజేయడం జరిగింది.అనంతరం లబ్ధిరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సహా మంత్రు లకు, కూన శ్రీశైలం గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది..ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,బాలప్ప ,మోటే శ్రీనివాస్ , కూన రాఘవేందర్ గౌడ్ , కృష్ణ యాదవ్ , రాకేష్ గార్లతో పాటు లబ్ధిరాలు, తదితరులు పాల్గొన్నారు..



# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని వెంటనే అమలు చేయాలి

**జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి.**
**రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావుకి గీతా కార్మికులను పరామర్శించడానికి సమయం లేదా! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి స్కీములు ప్రవేశపెట్టలేదు...**
**తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ విమర్శ...**
**సూర్యాపేటలో బాలాజీ రైస్ మిల్ నుండి సూర్యాపేట పురవీధులలో కదం తొక్కిన కల్లుగీత కార్మికులు.... మోకు, ముస్తాదులు, తాటి, ఈత కొమ్మలతో ర్యాలీలో పాల్గొన్న గీతా కార్మికులు.**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇస్తామని ప్రకటించిన హామీలు అమలు చేయకపోతే రేవంత్ ప్రభుత్వానికి చెయ్యి ఇవ్వడం ఖాయమని తెలంగాణ కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ ఆరోపించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని అన్నారు. కల్లు గీతకార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ ను 2000 రూపాయల నుండి నాలుగు వేలకు పెంచుతా అని చెప్పిన ప్రభుత్వం నేటికీ పెంచలేదన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎక్స్గ్రేసియా 5 లక్షలు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెలరోజుల్లోనే 10 లక్షల కు పెంచుతామని చెప్పిన రేవంత్ మాట తప్పారని మండిపడ్డారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు లిక్కర్ లో 25% వాట కల్పించాలన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఇంటి నిర్మాణంతో పాటు, వృత్తి, ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రములో రోజుకొక గ్రామంలో కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు మీద పడి చనిపోతున్నాడని వారిని కనీసం పరామర్శించే తీరిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేదా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి స్కీములు ప్రవేశపెట్టలేదన్నారు. నిత్యం స్వదేశీ వస్తువులను వాడాలని చెప్పే బిజెపి నాయకులు స్వదేశీ కల్లును, నీరాను ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం కేవలం కార్పొరేట్ శక్తుల లాభాల కోసం తప్ప కల్లుగీత కార్మికుల సంక్షేమం వీరికి పట్టదు అన్నారు. కల్లును ప్రభుత్వమే ప్రచారం చేయాలన్నారు. ప్రతి సొసైటీకి 20 లక్షలు నిధులు కేటాయించాలన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాలకు పూల మాలలు వేసి దండాలు పెడుతున్న పాలకులు సర్వాయి పాపన్న వారసులైన కల్లుగీత కార్మికుల సంక్షేమాన్ని మాత్రం పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**కల్లుగీత వృత్తి చేసే వారందరికీ**










**కాటమయ్య రక్షణ కిట్టు ఇవ్వాలి.**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కల్లు గీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్గ్రేసియాలు వెంటనే చెల్లించాలన్నారు. మీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ నెలకొల్పాలన్నారు. కల్లు గీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీతా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేయాలన్నారు.

**పాటల సిడి ఆవిష్కరణ...**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ రచించిగా ప్రముఖ కళాకారులు మానుకోట ప్రసాద్ ఆలపించిన “ మోకు పైలం మోయి గౌడ బింకి పైల మోయి గౌడ” అనే పాటల సిడిని హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ ఎండి సిగ విజయ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు మానుకోట ప్రసాద్, సందీప్, శ్రీకాంత్ ఆలపించిన గేయాలు కల్లుగీత కార్మికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బాలాజీ రైస్ మిల్ నుండి వేలాది మంది కల్లుగీత కార్మికులు మోకు, ముస్తాబులు, తాటి,ఈత కొమ్మలతో ప్రదర్శన జరిగింది. డప్పు మోతలతో సూర్యాపేట పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో అగ్రభాగాన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లుతో పాటు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, వివిధ జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు. కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలుగురి గోవిందు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చౌగాని సీతారాములు, బోలగారి జయరాములు, గౌని వెంకన్న, బొల్లె వెంకట మల్లయ్య, ఎస్ రమేష్ గౌడ్, బూడిద గోపి, పామన గుండ్ల అచ్చాలు, ఉష గాని వెంకట నరసయ్య, బండ కింది అరుణ్, గౌరీ అంజయ్య, జిల్లా నాయకులు కక్కిరేణి నాగయ్య, బైరు వెంకన్న గౌడ్, టైసన్ శ్రీను, ఉయ్యాల నగేష్, మడ్డి అంజి బాబు, బత్తుల జనార్ధన్, తుమ్మల సైదయ్య, గుణగంటి కృష్ణ, అబ్బ గాని బిక్షం, బోడ పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, నోముల వెంకన్న, జెర్రిపోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండఆర్టిసి డిపోను సందర్శించిన జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**మెరుగైన సేవలు అందించి డిపోను మొదటి స్థానంలో నిలపాలి**
**జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపోను హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపోను, స్థానికంగా ఉన్న రెండు బస్ స్టేషన్లను మరియు కొండమల్లేపల్లి బస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ డిపోలో ఉద్యోగులను కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మెరుగైన ఉత్తమ సేవలను అందిస్తూ.. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని పలు సూచనలు చేశారు. ఉద్యోగులు సమిష్టి కృషితో డిపోను ముందంజలో ఉంచాలని అన్నారు. బస్ స్టేషన్లను, డిపోను పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కార్మికుల సంక్షేమం కోసం ఆర్టీసీ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగులు కార్మికులు ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పని చేస్తూ డిపోను రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్ రెడ్డి, దేవరకొండ డిపో ఇన్చార్జి మేనేజర్ పడాల సైదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి భక్తులకు భిక్ష

**భిక్షను ఏర్పాటుచేసిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్**

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజంలోని మానవాళి దైవ మార్గంలో పయనించి దైవమార్గాన్ని ఆచరించినప్పుడే పాప పుణ్యాలు తొలగి దైవముక్తి దొరుకుతుందని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని తుల్చమ్మ కుంటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో విచ్చేసిన ఆయనకు దేవాలయ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామిని ఆరాధించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.



# మఠంపల్లి మండలంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

**- నిరంతరంగా తనిఖీలు ఉంటాయి.- ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి.- నిషేధిత వస్తువుల రవాణా పై నిఘా.- సోషల్ మీడియా నందు అసత్య ప్రచారాలు చేసిన ఇతర వ్యక్తుల మనోభావాలు కించపరిచేలా పోస్ట్ చేసిన కఠిన చర్యలు తప్పవుపెద్దపంగు బాబు ఎస్ఐ మఠంపల్లి**

**నీలగిరి వార్త ప్రతినిధి మఠంపల్లి**

సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా మండలంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని మఠంపల్లి ఎస్సై పెద్దప0గు బాబు గారు ఒక ప్రకటనలో తెలిపారు.మఠంపల్లి మండలం వరదాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వరదాపురం గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు అందర్నీ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర మీటింగ్ ఏర్పాటు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమనిబంధనల మేరకు మట్టంపల్లి మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తాము. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మండల ప్రజలు, పౌరులు రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గారు అన్నారు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుంది అని తెలిపారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచాము రహదారుల వెంట హోటల్స్ డాబాల్లో మద్యం అమ్మవద్దు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక క్రమశిక్షణలో పద్ధతి ప్రకారం నిర్వహించబడతాయి. ఓటు హక్కు అనేది చాలా పవిత్రమైనది దానిని అడ్డమైన ప్రలోభాలకు ఓటు హక్కును అమ్ముకోవద్దని సూచించారు



# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డుకు

**యశోద ఫౌండేషన్ చైర్మన్ బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు ఎంపిక**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 28**

మునగాల:కీర్తి ఆర్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ బిందు లిమా ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన సభలో వివిధ రంగాలలో పేదలకు సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న యశోద ఫౌండేషన్ చైర్మన్ బిసి సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్కరావును డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డుకు ఎంపిక చేసి శుక్రవారం నాడు ముఖ్య అతిథులుగా కీర్తి ఆర్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ బిందు లిమా మాజీ స్పీకర్ మధుసూదనా చారి దైవాజ్ఞ శర్మ ఉప్పుల శ్రీనివాస్ గుప్తా తదితరులు ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యశోద ఫౌండేషన్ తరపున సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రజా ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ ప్రజాసేవ చేస్తున్న డాక్టర్ నరాల రుక్క రావును అవార్డుకి ఎంపిక చేసామని నిర్వాహకులు తెలిపారు అవార్డు గ్రహీత డాక్టర్ నరాల రుక్మారావు మాట్లాడుతూ భవిష్యత్తులో యశోద ఫౌండేషన్ తరఫున ఎంతోమంది పేదలకు సాయం చేస్తామని అన్నారు.




# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎడ్యుకేట్ గర్ల్స్ సంయుక్తంగా ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ నమోదుల కోసం కళాజాత కార్యక్రమం శుక్రవారం దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద అవగాహన కల్పించారు. ఈ సదవకాశాన్ని విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ , మెప్మా, ఆర్ పి లు గీత, ప్రణవ్, అంజు మరియు అహ్మద్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నుండి డిసి సత్యమ్మ. తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకొని పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా చేయుటలో ముందుండాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో భాగంగా స్థానిక 4వ వార్డు ఖాసింపేట లో నిర్వహించిన పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత నినాదంతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వయంగా పాల్గొని వీధి పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు. ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యం కల్పించేందుకు అధికారులందరినీ ప్రజలతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు కూడా చురుకుగా ముందుకు రావాలని, ప్రతి ఇంటి ముందే పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం ద్వారా పట్టణం అందంగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో స్వచ్ఛత, పచ్చదనం, నీటి పరిరక్షణ వంటి అంశాలపై మున్సిపల్ శాఖ క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శ్రమదానం కేవలం ఒక కార్యక్రమం కాదని, అది స్వచ్ఛ సూర్యాపేట లక్ష్యానికి మొదటి అడుగని పేర్కొన్నారు. పట్టణం అందంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు కలసి రహదారుల పక్కన ఉన్న చెత్తను, కలుపు మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ ,అజీముద్దీన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,టీఎంసీ శ్వేత ,వార్డ్ అధికార్లు రామకష్ణ , ఎస్ .చంద్ర శేఖర్ ,మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా మున్సిపల్ కమిషనర్ పిలుపుకు స్పందించి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని శుభ్రతకు తమ వంతు సహకారం అందించారు.






# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నిరంజన్ అలీ

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐ ఎన్ టి యు సి జిల్లా సెక్రెటరీగా ఇటీవల నియమితులైన నిరంజన్ అలీ శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి యూనియన్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ నిరంజన్ అలీకి సముచితమైనటువంటి స్థానం ఐ ఎన్ టి యు సి కల్పించిందని యూనియన్ అభివృద్ధి కోసం పనిచేయాలని తెలిపారు.



# దీక్ష దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు

### దీక్ష దివస్ పైలాన్ దగ్గరికి రావాలి.

### తెలంగాణ ఉద్యమకారుడు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ ఉద్యమ కారులకు తెలియజేయునది ఏమనగా నవంబర్ 29వ తారీఖున దీక్షా దివాస్ సందర్భంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ముందుగల దీక్ష దివాస్ పైలాన్ వద్ద కార్యక్రమం జరుగును29 నవంబర్ 2009 సంవత్సరంలో నాటి ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కరీంనగర్ నుండి సిద్దిపేటకు వెళుతున్న క్రమంలో సమైక్య ఆంధ్ర పాలకుల కుట్ర ఫలితంగా అలుగనూరు వద్ద అరెస్టు చేసి అక్రమంగా ఖమ్మం కు తరలించిన క్రమంలో వరంగల్ చౌరస్తాలో ఆనాటి ఉద్యమకారులు ఆంధ్ర పాలకుల కుట్రలకు నిరసనగా బస్సు అద్దాలు పగలగొట్టినందుకులకు నా ఆధ్వర్యంలో 15 మంది ని ఇంతేజార్గంజ్ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు పంపినందున మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించడం వలన నాతోపాటు 14 మంది జైలు వెళ్లిన వారికి దీక్ష దివాస్ పైలాన్ వద్ద సన్మానం జరుగుతుంది కావున నవంబర్ 29వ తారీఖున జైలు కి వెళ్ళిన వారు ఉద్యమకారులు ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి గ విచ్చేయుచున్నారు కావున సకలానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు మరుపల్ల రవి.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

### బీసీ వెల్ఫేర్ కమిషనర్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ బాల మాయాదేవి ఐ ఏ ఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం బిసి వెల్ఫేర్ కమీషనర్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి, ఐ.ఏ.ఎస్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఐ.ఏ.ఎస్ బాల మాయ దేవీ కి ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, ఆలయ ఈఓ రామల సునీత, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాల మాయ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు దేవాలయ మహామండపంలో అమ్మవారి స్థలపురాణం వివరించి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ఈఓ రామల సునీత ప్రసాదములు అందజేశారు.



# కొణిజర్ల సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

**నీలగిరి వార్త వైరా:**

కొణిజర్ల మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున గుదే పుష్పావతి నామినేషన్ దాఖలు చేశారు . ఈ గుదే పుష్పావతి బీ ఫార్మసీ డిగ్రీ అర్హత కలిగి ఉన్నారు. ఆమెను కాంగ్రెస్ నాయకుడు సామినేని మంగపతి రావు ప్రతిపాదించారు. నామినేషన్ కార్యక్రమంలో పార్లమెంట్ ఎల్ డి ఎం నాయకుడు మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు పాల్గొని మాట్లాడుతూ అభ్యర్థిని ఉన్నత విద్యావంతురాలని, బిసి సామాజిక వర్గానికి చెందడం వారి కుటుంబం దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న రాజకీయ నేపథ్యం ఉందని ఇవన్నీ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు కలిసి వచ్చే అవకాశం అని పేర్కొన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని ఈసారి కూడా కొణిజర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కైవాసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థి బాగుంటే గుదే పుష్పావతి కాంగ్రెస్ పార్టీ ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ఎన్నికలలో విజయం సాధిస్తానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, వడ్డే నారాయణరావు, నెల్లూరు రమేష్, కొనతం ఉమా శంకర్, పాపినేని మంగపతి రావు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు-ఎస్సై

**నీలగిరి వార్త వైరాబీ**



స్థానికల ఎన్నికల నేపథ్యంలో, సోషల్ మీడియా ద్వారా నాయకులు పై ఉద్వేశపూరిత పోస్టులు, వ్యాఖ్యలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పి .రామారావు హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని, దీనికోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రూపులోని రాజకీయ నాయకులు పై అభ్యంతరకర పోస్టులు పెడితే అడ్మిన్లే బాధ్యులు అవుతారు అని ఆయన స్పష్టం చేశారు.

# ఎంపీ వద్దిరాజుకు జీవన సాఫల్య పురస్కారాన్ని బహుకరించిన

### భారత్ గౌరవ్ ఫౌండేషన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల చంద్ర శేఖర రావు సాధించి పెట్టడమే కాక తన పదేళ్ల పాలనలో హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఐటీ, పురపాలక,పరిశ్రమల శాఖల మంత్రిగా కే.టీ.రామారావు అమెరికాలోని న్యూయార్క్ డల్లాస్,చికాగోలకు ధీటుగా హైదరాబాద్ నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్న భారత్ గౌరవ్ ఫౌండేషన్ ఎంపీ రవిచంద్రకు జీవన సాఫల్య పురస్కారాన్ని బహుకరించింది.ఫౌండేషన్ 8వ వార్షిక పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ హైటెక్ సిటీలోని అవాసా హోటల్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుంచి పురస్కారాన్ని అందుకున్న ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో హైదరాబాద్ ఐటీ,ఫార్మా హబ్ గా రూపుదాల్చిందని.ఇక్కడ నుంచి ఎంతో మంది గొప్పగా ఎదిగి పలు దేశాలలో ఉన్నత పదవుల్లో అధిష్టించి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.మన దేశంలో యువతకు ఏ మాత్రం కొదవ లేదని,అపారమైన యువ సంపద ఉందని,40 ఏండ్ల వయస్సు లోబడి ఉన్న వాళ్లు కోట్ల మంది ఉండడాన్ని మొన్ననే ఖమ్మంలో సర్దార్ పటేల్ "యూనిటీ రన్"సందర్భంగా గుర్తు చేశానన్నారు.యువతకు అవకాశాలు ఇస్తే,వారి శక్తియుక్తులను సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత గొప్పగా ప్రగతిపథాన పరుగులు పెడుతుందన్నారు ఫౌండేషన్ నిర్వాహకులు సందేశ్ యాదవ్, ఆయన బృందం ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. రాజ్యసభ సభ్యుడిగా తాను విద్య, వైద్యారోగ్య రంగాల ఉన్నతికి,చిన్న,మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్,చిన్నజీయర్ స్వామి, ఒలింపిక్ ఛాంపియన్ సైనా నెహ్వాల్, ఐపీఎస్ అధికారి అంజనీకుమార్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు నిర్వాహకులు పుష్ప గుచ్ఛమిచ్చి సాదర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో ఘనంగా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి

### బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

### పాల్గొన్న వివిధ బీసీ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



సంఘసంస్కర్త, బహుజనుల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జ్యోతి రావు పూలే ప్రాంగణం వద్ద బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతితో పాటు బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓర్సు తిరుపతి మాట్లాడుతూ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశానికే మొదటి గురువు అని కొనియాడారు. బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం మనదేనని దానికోసం మనం ఒకటి అయ్యే సమయం వచ్చిందని కావున జరగబోయే ఎన్నికల్లో బీసీ స్థానాలతో పాటు జల స్థానంలో కూడా బీసీలు పోటీ చేయాలని సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటులో భాగంగా నేను నా వంతుగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలువెత్తు విగ్రహాన్ని ఇస్తానని ప్రకటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బహుజనుల కోసం నిస్వార్థంతో మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అన్నారు. అదేవిధంగా 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఇవ్వడానికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటీచేయాలని పోటీ చేసే బీసీలను గెలిపించుకునే బాధ్యత బిసి కులాల పైన ఉందని అన్నారు. రాబోయే కాలంలో బీసీలదే రాజ్యాధికారం అని కావున ఇప్పటికైనా బీసీ కులాలుగా వృత్తులు వేరైనా బీసీలమంతా ఒక్కటేనని గుర్తించుకోవాలని అన్నారు. రాష్టంలో జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల పోరాటంలో బీసీ ఎస్సీ ఎస్టీ లు కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు నామాల సత్యనారాయణ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మీనారాయణ, ఓర్సు సాంబయ్య, కందికొండ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు జనగాం కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణదీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, బీసీ పవర్ రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు యాదవ్, బీసీ ఆర్టీసీ కన్వీనర్ రవి గౌడ్, బీసీ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, భేతి భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు మారపాక రమేష్ ముదిరాజ్, ధూపటి మనోహర్ గౌడ్, బీసీ యూత్ నాయకులు దేవోజు హేమంత్, కొయ్యడి సంపత్, సంగినేని లఖన్ ముదిరాజ్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య చంద్రకాంతయ్య శ్రేష్ఠి జన్మదిన వేడుకలు






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏవీ వీ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఆచార్య చందా కాంతయ్య శ్రేష్ఠి జన్మదిన వేడుకలు జరిగినవి స్థానిక ఏవీ వీ జూనియర్ కళాశాలలో ఆచార్య చందా కాంతయ్య శ్రేష్ఠి జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగినవి సభ అధ్యక్షత వహిస్తూ డాక్టర్ నాగ బండి నరసింహారావు 80 ఏళ్ల క్రితం పేద విద్యార్థుల కోసం ఈ సంస్థను స్థాపించి సమాజం కోసం పరితపించాడని కొనియాడారు కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయకుమార్ మా నాన్న నడిచిన దారిలో నడుస్తూ సంస్థ యొక్క మనుగడకు విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు అనుక్షణం సహాయం చేస్తూనే ఉంటామన్నారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు వందేమాతరం రవీందర్ సమాజంలో అణగారిన విద్యార్థులకు చేయూతనిచ్చి నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తు తరాల వారికి నిర్ణయాత్మకమైన లక్ష్యాన్ని చేరుటకు మేమెంత ప్రయత్నం చేస్తున్నాము ఈ ఏవీవీ విద్యాసంస్థలు కూడా అట్లాగే నిండైన ప్రయత్నం చేస్తున్నామన్నారు నగరంలోని పిల్లలందరూ ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరుకున్నారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు ఏవీవీ మారుపేరు అన్నారు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజేందర్ రెడ్డి నేటి విద్యార్థులకు కావలసిన తీరులో అనేక విషయాలను క్షుణ్ణంగా వివరిస్తూ అందజేస్తూ నేటి మన విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు ఏవీవీ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి వాసుదేవులు ఏ పేద విద్యార్థి మన కళాశాలలో చేరిన మనము ఎంతో శ్రమించి వారికి ఉత్తమమైన విద్యలు అందించుటకు మాఆధ్యాపక బృందం నిరంతనం శ్రమిస్తున్నదన్నారు వ్యవస్థాపక జన్మదినోత్సవము సందర్భమునవిద్యార్థులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్ పాలకవర్గ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల శ్రీనివాసరావు అధ్యాపక అధ్యాపకేతర బృందం పుర ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల బృందం పాల్గొని విజయవంతం చేశారు ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల చేత స్వర్ణ పథకములు అందజేయబడినవి రాబోయే రోజులలో విద్యార్థులందరూ జాతి నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరుకున్నారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమములు సభికులను అలరించినవి.

# అవసరాలు పెరుగుతున్నాయి సదుపాయాలు తగ్గిపోతున్నాయి

### సి కెవైద్యశాల దుస్థితి.

### సి కేం వైద్యశాల సందర్శించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య బృందం. తక్షణమే సదుపాయాలు కల్పించాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



పేద మధ్యతరగతి ప్రజల కోసం నిర్మించిన సికేఎం ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయని, సౌకర్యాల లేమితో, గర్భిణీ స్త్రీలు నానా అవస్థలు పడుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకం సంధ్య అన్నారు.శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య బృందం సి కె ఎం వైద్యశాలని సందర్శించి గర్భిణీలు, బాలింతలు దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ, జిల్లా కార్యదర్శి కనకంసంధ్య మాట్లాడుతూ, సి కె ఎం ఆస్పత్రి 60 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయినప్పటికీ, సదుపాయాలు,వసతులలో మెరుగైన నిర్వహణ లేదని రోజుకు 300 నుంచి 400 మంది ఓపి పేషన్స్ వస్తున్నారని అలాగే 20 నుంచి 30 డెలివరీలు జరుగుతున్నాయని కానీ సిబ్బంది కొరత సేవల స్థాయి తగ్గిపోవడంతో రోగుల సంరక్షణ ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సికేఎం ఆస్పత్రిలో సుమారు 26% పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫలితంగా గర్భిణీలు వైద్య పరీక్షలు ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ కోసం ఆసుపత్రిలో సదుపాయాలు లేకపోవడంతో వారు ప్రైవేటు డయాగ్నస్టిక్స్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని పెంచుతుందని వారు అన్నారు. అంతే కాదు సికేఎం ఆస్పత్రిలో రోగుల నుండి సిబ్బంది డబ్బులు బాగా వసూలు చేస్తున్నారని డెలివరీ అయిన పేషెంట్ ని బెడ్ మీదకి షిఫ్ట్ చేయాలంటే 500 రూపాయలు, పాప లేక బాబుని శుభ్రం చేయాలంటే 1000 రూపాయల చొప్పున అడుగడుగున డబ్బులు వసూలు చేస్తున్నారని పేషంట్స్ పేరెంట్స్ చెబుతున్నారని, ఆసుపత్రిలో ఈ ఆర్థిక దోపిడీని అరికట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే సికేఎం ఆసుపత్రి పైన దృష్టి పెట్టాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు రేడియాలజీ,,ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు,శానిటేషన్ పని వర్కర్లను వెంటనే భర్తీ చేయాలని ఆసుపత్రిలో వసతి లోపాలు తీర్చేందుకు తగిన నిధులు కేటాయించాలని, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తున్న పేద మధ్యతరగతి గర్భిణీల కుటుంబాల కోసం ఉచిత లేదా తక్కువ చార్జీల సేవల పథకం అమల్లోకి తేవాలని, ఆస్పత్రి నిర్వహణలో పేషంట్-ఫస్ట్ విధానం, పారదర్శకత బాధ్యత వహించే ప్రమాణాలను అమలు చేయాలని, ఒక సమగ్ర సమీక్ష మరియు పైలెట్ కమిటీ నియమించి ఆసుపత్రులను వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య జిల్లా కమిటీ సభ్యురాలు ఈక.యమున, పెండ్యాల. లలిత, బెల్లంపల్లి. భారతి, పల్లెపు. మంజుల, జక్కుల జక్కుల కోమల. కోమల తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ బిజెపి జిల్లా కార్యాలయంలో

## ఘనంగా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్లోని బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలేచిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావు అమరేందర్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, బెజ్జంకి పూర్ణచారి, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, మలోతు నాను నాయక్, కురిమిండ్ల సదానందం, పెరుగు సురేష్, జితేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తున్నాం అని, వారి ఆశయ సాధన కోసం పని చేస్తున్న బిజెపి వారి వర్ధంతి కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తుంది అని బిజెపి చేపట్టిన కుల గణనలో భాగంగా బీసీల లెక్కలు తేలనున్నాయి మోడీ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం అని గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసింది అని ఆరోపించారు. బీసీని ప్రధాని



చేసిన పార్టీ బీజేపీ అనేక రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులను చేసిన పార్టీ బీజేపీ అని తెలియజేశారు. అత్యధిక బీసీలు పార్లమెంట్ సభ్యులు ఉన్న పార్టీ బీజేపీ దేశ వ్యాప్తంగా అత్యధిక శాతం బీసీ ఎమ్మెల్యేలు ఉన్నా పార్టీ కూడా బిజెపినే, అని అందుకే దేశ వ్యాప్తంగా బీసీ సామజికవర్గం బీజేపీకి అండగా నిలబడింది ఉదాహరణకు బిహార్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే దానికి ఉదాహరణ అని అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ వారి బాటలో నడుస్తుంది బిజెపి పార్టీ అని స్పష్టం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు

## రేవూరి, నాగరాజు, ఛైర్మన్లు మార్నేని, ఇనుగాల.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా గీసుకొండ క్రాస్ లోని పిఎస్ఆర్ గార్డెన్ నందు టిపిసిసి అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి కుమారుడు నితిన్ దివ్య ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలిసి ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

## కలెక్టర్ డాక్టర్ సత్యశారద.

## సైన్స్ ఫెయిర్ ను సందర్శించిన కలెక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ మరియు ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాల బాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో మున్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు. శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. జీవవిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ, నీటి నిర్వహణ, పునర్వినియోగ శక్తులు, వ్యవసాయ యాంత్రీకరణ, సుస్థిర అభివృద్ధి, రోబోటిక్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు వంటి విభాగాల్లో విద్యార్థులు సరికొత్త నమూనాలు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ"గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం" అన్నారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. డిసెంబర్ రెండవ వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే ప్రద ర్శనలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులను పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. రైతులకు ఉపయోగపడే స్మార్ట్ సీడ్ ప్లాంటర్, అప్రమత్తత కలిగించే రోడ్ యాక్సిడెంట్ అలర్ట్ సిస్టమ్, నీటి కొరత



నివారణకు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ మోడల్, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, పారిశుద్ధ్యానికి సెన్సార్ ఆధారిత డస్ట్ బిన్, అనారోగ్యులను పర్యవేక్షించే హెల్త్ మానిటరింగ్ బ్యాండ్, శారీరక శ్రమ తగ్గించే శ్రామికుల కోసం బరువుల మోయు యంత్రం లాంటి ప్రాజెక్టులు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. పాఠశాల విద్యార్థుల్లో సమాజ సేవ భావన పెంపొందించేందుకు, సమస్యలను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి పరిష్కార మార్గాలను ఆచరణలోకి తేవడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది. ఈ వేదిక మాలోతైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చింది" అని చెప్పారు. ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసారు"ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారు కావడానికి ఇది గొప్ప పునాది" అని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై శుక్రవారం సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, రేపు ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఎలుకుర్తి గ్రామంలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శుక్రవారం గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



# ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహాత్మ జ్యోతిబా పూలే 135,వ వర్ధంతి నీ పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ములుగు రోడ్ లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య అలాగే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల రవి పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11 నుండి 28 నవంబర్ 1890 వరకు మహాత్మ జ్యోతిబా పూలే ప్రస్తావం జరిగినదని, సత్యశోధక సమాజ్ అనే సంస్థను ఆయన స్థాపించి దాని ద్వారానే శూద్రులకు విద్యనభ్యసించడానికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఆయన సమాజ సేవకు మెచ్చిన ప్రజలు అయన కు మహాత్మా అనే బిరుదు ఇచ్చారాని అన్నారు. సమాజంలో సగభాగం ఉన్నటువంటి స్త్రీలకు విద్యను అందించిన మహనీయుడు మానవ హక్కుల ప్రదాత బ్రాహ్మణిజంలో ఉన్న తంతును తెలియజేయుటకు తృతీయ రత్న అనే నాటకాన్ని రచించి ప్రజల ను చైతన్యపరిచారాని అన్నాడు. పేద పిల్లలకై 48 పాఠశాల లను అయన నిర్మించారనీ సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి సమాజంలో ఉండబడేటటువంటి సామాజిక రుగ్మతలకు పరిష్కారాన్ని చూపించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మల అంబేద్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# 48,49 డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## దర్గా ప్రభుత్వం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ కోసం నిధులు మంజూరు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొ న్నారు శుక్రవారం నాడు ఎమ్మెల్యే నాయిని నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 49 వ డివిజన్ ప్రగతి నగర్లో రూ.100 లక్షలతో 48 డివిజన్లో రూ. 209 లక్షలతో అంతర్గత రోడ్లు అభివృద్ధి, సైడ్ డ్రైన్ నిర్మాణం,దర్గా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల అభి వృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. స్థానిక ప్రజలను మమేకం చేస్తూ సాగిన ఎమ్మెల్యే నాయిని పర్యటన ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు గడిచిన రెండేళ్లలోనే చేపడుతున్నా మని తెలిపారు. ఎక్కడ కూడా రాజకీయ భేదాలకు తావు లేకుండా అన్ని డివిజన్లను సమపాళ్లలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొ న్నారు. ఒకే రోజు సుమారు 300 లక్షలతో పనులకు శంకుస్థాపనలు చేయడంలో మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి కనపడు తుందని ఆయన అన్నారు. అనంతరం దర్గా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపా యాల కల్పనకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దర్గా పాఠశాలలో విద్యార్థుల హాజరు



శాతం అధికంగా ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా,వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని విద్యార్థులకు వెల్లండించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి గుర్తి ంపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు సత్రాజ్ బేగం,మనసా రామ్ ప్రసాద్,మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్,మట్టెడ కు మార్,లెంకలా శ్రీనివాస్ డివిజన్ అధ్య క్షులు మల్లారెడ్డి,సింగారపు రవి ప్రసాద్ ,అధికారులు రవి కుమార్, శ్రీకాంత్, రవీందర్లు అజీజ్,ప్రవలిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.



# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామ మరుపాక అనిత శివ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థికసహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు వినూత్న రీతిలో ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు గార్ల చిత్రపటాలతో కొత్త గృహానికి నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ఇలాంటి కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తదనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ"ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాలకి సొంతిల్లు కలనే నిజం అవుతోంది. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా



ముందుకు సాగాలి," అన్నారు. అలాగే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గృహ ప్రవేశం చేసిన మరుపాక అనిత - శివ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ ఛైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్బోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పెద్ద వంగర మండల తాసిల్దార్ మహేందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల తాసిల్దార్ మహేందర్ 20,000/- లంచం తీసుకుంటుండగా రెడ్ హేండ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.



# అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి అయ్యేలా చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి.

పలు అభివృద్ధి పనుల పై కమిషనర్ తో కలిసి సమీక్షించిన మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి ఎస్ ఈ సత్యనారాయణ తో కల వివిధ అభివృద్ధి పనుల పై చర్చించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ అమృత్ 2.0 అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం యు జీ డి, సౌత్ ఏషియా ప్రతినిధులతో ( కే ఎఫ్ డబ్ల్యూ) రివ్యూ సమావేశం , అమృత్ వాటర్ సప్లై పురోగతి ఇందు కోసం మంజూరైన రూ.550 కోట్ల పనుల ప్రతిపాదనలు, యు జీ డి పైన ఇటీవల నగరం లో పర్యటించిన సౌత్ ఆసియా ప్రతినిధులు కే ఎఫ్ డబ్ల్యూ చర్చించిన తరుణం లో అట్టి ప్రాజెక్ట్ పురోగతి,ఇటీవల సిడిఎంఎ, ఈ ఎన్ సి ప్రతినిధులతో వర్చువల్ గా నిర్వహించిన సమావేశం లో సాంకేతిక చర్చ కు సంబంధించి అంశాల సమీక్షించి అట్టి పనులకు ఈ ఎన్ సి వద్ద త్వరగా అప్రువల్ తీసుకోవాలని మేయర్ ఎస్ ఈ కి.సూచించారు.



# పూలే సర్వస్వం త్యాగం చేశారు - బీఎస్పీ నాయకులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని కాంట అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బహుజన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతు మహాత్మ జ్యోతి పూలే తన కోసం కాకుండా సమాజం కోసం, సమాజ శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేశారని అని అన్నారు. పూలే ఆశయ సాధనకై అందరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల శంకర్, రహీం బాబా, తాటిపెల్లి అభిలాష్, అంగూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి

**మార్కాపురం నవంబర్ 28 నీలగిరి వార్తా ప్రతినిధి.**

భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమాన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మార్కాపురం మండలం దరిమడుగులోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నా హనుమారెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. శంకర్ బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ గర్భస్రావ నియంత్రణ చట్టం కమిటీ సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య అధ్యక్షతన డీఎంహెచ్వో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో అనుమతి పొందిన ఆసుపత్రుల్లో జరుగుతున్నటువంటి అబార్షన్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను చర్చించడం జరిగింది. అబార్షన్లు ఎక్కువగా నమోదవుతున్నటువంటి హాస్పిటల్ ల లో ఆడిట్ నిర్వహించాలని, వారు నమోదు చేస్తున్న కారణాలను పరిశీలించాలని, ఆర్ఎంపీలను ఈ విషయంలో ఎక్కువగా మానిటరింగ్ చేయాలని, సభ్యులు సూచించారు. 12 నుండి 20 వారాల వరకు ఒక గైనకాలజిస్ట20- 24 వారాల వరకు ఇద్దరు గైనకాలజిస్టుల పర్యవేక్షణలో చట్టంలో పేర్కొన్న కారణముల ప్రకారం అనుమతి పొందిన ఆసుపత్రిలో నిర్వహించవచ్చునని ప్రైవేట్ ఆస్పత్రులకు 24 వారాల పైబడినవారువగర్భస్రావానికి వచ్చినట్లయితే వారిని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి రెఫర్ చేయాలని, ముగ్గురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డు పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల ఎంటీపి కిట్ లు ఎలాంటి పర్యవేక్షణ లేకుండా గైనకాలజిస్టుల సూచన లేకుండా సొంతంగా కూడా వినియోగిస్తున్నారని, దీనివల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని అందువలన డ్రగ్ కంట్రోల్ అథారిటీ వారి సహకారంతో వీటి వినియోగాన్ని నియంత్రించాలని, ఎంపీపీ కిట్స్ డిస్ట్రిబ్యూటర్ లపై నిఘా ఉంచేలా చూడాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ వారని కోరాలని సభ్యులు సూచించారు. అబార్షన్ల విషయంలో అవగాహన కలిగించేందుకు , నిఘా ఉంచేందుకు క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు భరోసా , గ్రామ సహాయక సంఘాలు మహిళ శిశు సంక్షేమ శాఖలను భాగస్వాములు చేయాలన్నారు.



ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ఏంటీపి చట్టం సురక్షితమైన గర్భస్రావ సేవలను అందించేందుకు, అసురక్షిత గర్భస్రావాల వల్ల కలిగే మాతృ శిశు మరణాలను తగ్గించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనుమతి పొందిన ఆసుపత్రులు తాము చేసే ప్రతి అబార్షన్ కు సంబంధించిన రికార్డులను నమోదు చేసి రిపోర్టులను ప్రతి నెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి సమర్పించాలన్నారు.ఈ కమిటీ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి , కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాధిక, డాక్టర్ కే రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మహేష్, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి గంగాభవాని, స్వచ్ఛంద సంస్థ నుండి శ్రీ శ్రీకాంత్, మాత శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ అధికారి జి ప్రసన్న కుమార్, డెమో వి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య డిమాండ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట వద్ద గల సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్లో ఉదయం 11 గంటలకు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. దీనికి పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య మాట్లాడుతూ వరంగల్ నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు భూ పోరాటాలు నిర్వహించి వేల మందికి గుడిసెలు వేయించడం జరిగిందని వీరంతా పేద వర్గాలకు చెందిన వారిని ఇప్పటివరకు వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించి గుడిసెలు లేని నగరంగా చేస్తానని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అధికారంలో ఉండి పేద ప్రజలను పట్టాలు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీ అమలు చేయలేదు. వరంగల్ నగరంలో అనేక ప్రభుత్వ భూములను ధనవంతులు ఆక్రమించుకొని దర్జాగా బిల్డింగులు కట్టుకుంటే చూస్తూ ఊరుకున్నటువంటి ప్రభుత్వాలు



పేద ప్రజల గుడిసెలకు మాత్రం పట్టాలు ఇవ్వట్లేదని అన్నారు. వరంగల్ , హనుమకొండ, వర్ధన్నపేట తదితర ఏరియాలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పేద ప్రజలకు పట్టాలు ఇవ్వడానికి చొరవ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ వరంగల్ నగరంలోని గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ రెండవ తారీకు నుండి ఆరవ తారీకు వరకు మండల ఆఫీసుల ముందు నిరాహార దీక్షలు చేస్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పట్టాలు సాధించేవరకు విశ్రమించబోమని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, ఆరూరి కుమార్, ఎండి బషీర్, వల దాసు దుర్గయ్య, గుడిసె సెంటర్ల నాయకులు రామ సందీప్, ఉసిల్ల కుమార్, ప్రభాకర్, జానీ, రవి, సాంబయ్య తదితరులు పాల్గొనడం జరిగింది. వల దాసు దుర్గయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు

# ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాలి

నగర మేయర్ గుండు సుధారాణి.

బాల సముద్రం మార్కెట్ లో ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమం.స్వయం గా అవగాహన కరపత్రాలను వ్యాపారులకు అందజేసిన మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాల సముద్రం ఎల్ ఐ సి మార్కెట్ ను పర్యావరణ హిత మార్కెట్ గా తీర్చిద్దాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. హన్మకొండ లోని బాల సముద్రం (ఎల్ ఐ సి)మార్కెట్ లో శుక్రవారం బల్దియా శానిటేషన్ విభాగం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన కార్యక్రమం లో నగర మేయర్ ముఖ్య అతిథి గా హాజరై ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బాల సముద్రం మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఇందుకోసం మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించుకునే ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యత గా సహకరించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అనేక రకాల అనర్థాలకు కారణ భూతం అవుతుందని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసి పోకుండా రసాయనాలను విడుదల చేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అన్నారు. తద్వారా కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని అందువల్ల ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలని, తారతమ్యాలు లేకుండా మార్కెట్ లో కూరగాయలు కొనుగోలు చేయడానికి అన్ని వర్గాల అన్ని వయసుల వారు వస్తారని, కూరగాయల వ్యాపారాలు నిర్వహించేవారు తమ వద్దకు కొనుగోళ్లకు వచ్చే ప్రజలకు ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగం లో ఉన్న బయో డి



గ్రేబుల్, బట్ట, కాగితపు, జూట్ సంచులను వినియోగించేలా ప్రోత్సహించాలని తెలి పారు. మన జీవన సరళి మార్చుకోవడం లో భాగం గా పర్యావరణాన్ని సంరక్షించి భావి తరాలకు కాలుష్య రహిత జీవనాన్ని పొందేలా చూడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.అనంతరం మార్కెట్ లో గల పలు దుకాణ దారులకు ప్లాస్టిక్ వల్ల కలిగి అనర్థాలను తెలియజేసే కరపత్రాలను మేయర్ స్వయం గా అందజేసి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవి కుమార్ డిఈ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసిపి డబ్ల్యూ యు నూతన కమిటీ ఆవిర్భావం

## అధ్యక్షులుగా మాచర్ల తిరుమలరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 28:**

ఖమ్మం మానస కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (కేఎంపిడబ్ల్యూ యు) నూతన కమిటీ ఆవిర్భావం సందర్భంగా అధ్యక్షులు మాచర్ల తిరుమలరావు, మాట్లాడుతూ పెయింటింగ్ యూనియన్ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోయే శుభ దినం, సభ్యుల ఆశీర్వాదాలతో, అత్యంత విశ్వాసంతో ఏడుగురిని ఎన్నుకోవడం మాకు లభించిన గొప్ప గౌరవం. మా మీద విశ్వాసం ఉంచిన ప్రతి సభ్యునికి పేరు పేరు న హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం పెయింటింగ్ యూనియన్ శక్తి, ఏకత, ఐక్యతకి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమం సందర్భంగా సభ్యులందరూ భారీగా హాజరై, ఉత్సాహపూర్వకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన భవ్యమైన బైక్ ర్యాలీ, యూనియన్ శక్తి, ఉత్సాహం, సంకల్పాన్ని ప్రతిబింబించింది. బైకులతో తాండవించిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించి, సంఘం శక్తివంతమైన ఐక్యతను ఖమ్మం జిల్లాకు చాటిచెప్పింది. సభ్యులు, అభిమానులు, పెద్దలు ప్రేమతో, ఆదరాభిమానంతో చేసిన పాలాభిషేకాలు, కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చాయి. ఆ క్షణాలు జీవితంలో మరచిపోలేని చారిత్రాత్మక క్షణాలుగా నిలిచిపోతాయి. ఈ ప్రేమాభిషేకాన్ని మేము కేవలం గౌరవంగా మాత్రమే కాకుండా ఒక బాధ్యతగా, ఒక ధర్మంగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయం మన ఖమ్మం మానస కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కు లభించిన కొత్త రిజిస్ట్రేషన్ నెంబర్ ఎ/319/ డి.వై.సి.ఎల్- ఖమ్మం/2025 మన ప్రయాణంలో ఒక స్వర్ణాక్షర ఘట్టం. ఈ రిజిస్ట్రేషన్ నంబర్ మన పెయింటింగ్ యూనియన్ కు చట్టబద్ధత, ఆధికారికత, విశ్వసనీయత అనే మూడు, బలమైన స్తంభాలను ఇచ్చింది. ఈ నెంబర్తో మన అన్ని సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంబంధిత వ్యవహారాలు మరింత పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అమలవుతాయి. ఇది మన పెయింటింగ్ సంఘానికి ఒక కొత్త వెలుగు, కొత్త దీప్తి, కొత్త భవిష్యత్ దిశ. బాబురావు పెట్రోల్ బంక్ దగ్గర నుండి జడ్పీ సెంటర్ వరకు బైక్ ర్యాలీతో జై పెయింటర్ జై జై పెయింటర్ అంటూ, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, పెయింటర్ల ఐక్యత వర్ధిల్లాలి అని, భారీగా నినాదాలు ఇస్తూ, జెడ్పి లో గల అంబేద్కర్ విగ్రహానికి, పెద్ద పూలదండ వేయడం జరిగింది. మేము సాధించుకున్న రిజిస్ట్రేషన్ నెంబర్ ను ఎంతో ఆనందంగా బాంబులు కాలుస్తూ, కార్యక్రమానికి హాజరైన సభ్యులందరికీ తెలియజేయడం జరిగింది. ఈ రోజు జరిగిన కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకం చేసిన అంశం సభ్యుల ఐక్యత. యువత నుంచి పెద్దల వరకు, అందరూ ఒకే తాటిపై నిలబడి, కార్యక్రమాన్ని ఘనవంతం చేయడం మన ఖమ్మం మానస కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ బలం ఎంత గొప్పదో మరోసారి నిరూపించింది..ప్రతి చిరునవ్వు, ప్రతి జైకొట్టు, ప్రతి పువ్వు, ప్రతి అభినందన మన సంఘం శక్తికి ప్రతీక. అధ్యక్షుడి బాధ్యతగా, నేను చేసే ప్రతి పని సభ్యుల అభ్యున్నతికే అంకితం. మొదటగా నా కార్యచరణలో భాగంగా సభ్యుల సమస్యల పరిష్కారం. సేవా కార్యక్రమాల విస్తరణ. మన పెయింటింగ్ యూనియన్ కు ఉపయోగపడే కార్యక్రమాలు. చేపట్టడం ఇవన్నీ మా కార్యాచరణలో ముఖ్య ప్రాధా న్యత పొందనున్నాయి. భవిష్యత్ కార్యక్ర మం కార్యక్రమం పెయింటింగ్ యూని యన్ కు కొత్త శక్తిని, మాకు కొత్త బాధ్య తను, మా ప్రయాణానికి కొత్త దిశను ఇచ్చింది. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిబద్ధతతో, నిస్వార్థ సేవతో, ప్రకాశవంత మైన భవిష్యత్తు వైపు ముందుకు నడిపి స్తామని మేము హామీ ఇస్తున్నాము. మనందరం కలిసి సంఘ బలం, సేవ ధర్మం, అభివృద్ధే లక్ష్యం అనే సంకల్పంతో ముందుకు సాగుదాం. ఖమ్మం మానస కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ సభ్యులుగా, గుంజులూరి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు, మాచర్ల తిరుమలరావు అధ్యక్షులు, మేడబోయిన రమేష్ ఉపాధ్య క్షులు, మాలోత్ సురేష్





ప్రధాన కార్యదర్శి, కత్తుల శ్రీను సహాయ కార్యదర్శి, వారగని రమేష్ కోశాధికారి. ఈ కార్యక్రమంలో పెద్దలు కోటపర్తి మాధవరావు, పూరండ్ల యాకయ్య, పేరాల రామచంద్రు, కలకోట వెంకటేశ్వర్లు, కుక్కల జోసెఫ్, కాలేపోగు వెంకట్రావు, షేక్ దస్తగిరి పాషా, నాగేశ్వ రరావు లంజ పెల్లి క్రాంతి, క్యాంప్ వెంకటే శ్వర్లు, దుబ్బాకుల కృష్ణ, కుక్కల స్వామి, మధు, యాకూబ్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీకాంత్, బాబు శేఖర్, వీరేషం యూసుఫ్, అన్వర్, చంటి, పాషి, రాము,సాయి, షహేన్షా, దుర్గారావు పవన్ మరియు పెయింటింగ్ మేస్త్రిలు వర్కర్ సోదరులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించండి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

త్వరలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను సర్పంచ్ లు గా, వార్డు సభ్యులుగా ఎన్నుకొని గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి లో బిజెపి రూరల్ అర్బన్ పార్టీ అధ్యక్షులు మొగిలి మహేష్ చిల్ల శ్రవణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు బిజెపి ముఖ్య నాయకులతో గంగడి కృష్ణారెడ్డి చొప్పదండిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కనీ విని ఎరుగని రీతిలో 2014 నుంచి మోడీ సర్కార్ ఇబ్బడి ముబ్బడిగా నిధులు ఇస్తుందని అంతేకాక ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, స్మశాన వాటికలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరయ్యాయని, వీధిలైట్ల నుంచి సిసి రోడ్ల వరకు పశువుల టీకాలు నుంచి కోవిడ్ టీకాల వరకు మోడీ ప్రభుత్వమే ఇస్తున్నదని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారు ప్రతి గ్రామానికి ఉపాధి హామీ నిధులనుంచి సీసీ రోడ్లు డ్రైనేజీలను మంజూరు ఇప్పించారని, పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పరీక్ష ఫీజులు ఇప్పటికే చెల్లించారని, చొప్పదండి నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరికరాలు సి ఎస్ ఆర్ నిధులనుంచి అందించారని గుర్తు చేశారు. స్థానిక సర్పంచ్ గా బిజెపి నాయకులు ఉంటే పార్లమెంట్ సభ్యులతో అనుసంధానంగా ఉండి గ్రామ ప్రజలకు మరిన్ని నిధులతో సేవలు అందించగలరని కావున



ప్రజలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇచ్చి సర్పంచులు వార్డు సభ్యులుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరీంనగర్ ఒకటో డివిజన్ కార్పొరేటర్ మండల ఇన్చార్జి కొలగాని శ్రీనివాస్కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీ నారాయణ చొప్పదండి మండల ఇంచార్జ్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులుమొగిలి సారయ్య, భూమిరెడ్డి, కిట్టు గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి,రాపెల్లి శ్రీనివాస్, మంచి కట్ల మల్లేష్, కాయిత సాయి రాజేందర్, జొంగోని తిరుపతి గౌడ్ ,జక్కుల అంజయ్య, శంకర్ ,దయ్యాల శేఖర్ చీకట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గా సాన కిషన్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు సదానందం గౌడ్, జుట్టు గజేందర్ సంయుక్తంగా కరీంనగర్‌కు చెందిన సాన కిషన్ ను రాష్ట్ర సంఘం అదనపు ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.సంఘ కార్యకలాపాల పటిష్టీకరణలో ఆయన అనుభవం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిన్నింటి తిరుపతి రావు, కోట శ్యామ్‌కుమార్, సీనియర్ నాయకులు, సాన కిషన్ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన సేవలు మరింత దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాత్మాబాపుజ్యోతిరావు పూలే 134వ వర్ధంతి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. మహాత్మా బాబు జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువుగా ప్రపంచ ప్రఖ్యాతి కాంచినటువంటి సంఘసంస్కర్తగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ముఖ్యంగా దేశంలో ఆడపిల్లలకు చదువును నేర్పించాలి చదువు ద్వారా మాత్రమే సమాజంలో మార్పు అనేది మొదలవుతుందని చెప్పినటువంటి మహనీయులు బాబూ జ్యోతిరావు పూలే, మహనీయుల యొక్క ఆలోచన విధానాన్ని ఆచారాలను సమాజ శ్రేయస్సు కొరకు భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యతగా భావించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్ధంతి కూడా అధికారికంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఒక దళిత బిడ్డగా ప్రభుత్వాలకునేనతెలియజేస్తున్నాను. భవిష్యత్ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి తెలుసుకోవాలి అనేక గ్రంథాలు వారి గొప్పతనాలలిఖించబడి ఉన్నాయి.దేశంలోని యువతి యువకుల బాపు జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని సందర్భంగా పిలుపునిస్తున్నాను. కార్యక్రమంలో గోస్కిశంకర్, సముద్రాల అజయ్,ఎర్రోళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి

### బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ ఘన నివాళులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హైదరాబాద్ కోఠిలోని బీసీ సంఘం భవనంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ ఇంచార్జి పొలాస నరేందర్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కొండ దేవయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం సేవ చేసిన మహాత్మా పూలే సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. విద్యే సమాజానికి బంగారు బాట అని భావించి, సావిత్రిబాయి పూలేను తొలి మహిళా ఉపాధ్యాయినిగా నిలిపారు. పేదల పిల్లలకు విద్య అందించేందుకు పాఠశాలలు, రాత్రి బడులు స్థాపించి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు" అని తెలిపారు పొలాస నరేందర్ మాట్లాడుతూ మహాత్మా పూలే దంపతులు 40ఏళ్లు నిరంతర సామాజిక ఉద్యమాలతో బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడారు. రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి రంగాల్లో అణగారిన వర్గాలు ఎదగాలన్నది వారి లక్ష్యం. మహిళలు, వితంతువులు, గర్భిణీలు అన్యాయం ఎదుర్కొన్న ప్రతిచోట పోరాటాలు జరిపారు" అని పేర్కొన్నారు మహాత్మా పూలే ఆశయాలు సిద్ధాంతాలు భావితరాలకు నిత్యస్ఫూర్తిగా నిలుస్తాయని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆ ఆదర్శాలను అనుసరించాలని నేతలు అభిలషించారు.



## ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నివాసంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలం జంగమాయిపల్లి గ్రామంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రెడ్డి నివాసంలో శ్రీశ్రీశ్రీ. ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమాన్ని పూజారి శ్రీనివాస్ రావు ఘనంగా జరిపించారు. ఉదయం 11.30 గంటల నుండి అయ్యప్ప రజిత వెంకట్ రెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటలకు 18 మెట్ల పడిని వెలిగించి, అయ్యప్పకు హారతులు ఇచ్చారు. అనంతరం మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి, స్వామి పాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా 18వ మెట్టు రాజేందర్ నాథ్ నారికేలా గురుస్వామిని, ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయ పూజారి శ్రీనివాస్ గురు స్వామిని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రెడ్డి దంపతులు శాలువాతో సత్కారించి, ఆశీర్వాదలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, ప్రతినిధులు శ్రీనివాస్, ఈశ్వరగౌడ్, మురళి, తరుణ్ స్వామి, అయ్యప్పలు పాల్గొన్నారు.



## చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

విద్యార్థులు చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రతిరోజు స్నానం చేయాలని, శుభ్రమైన, ఎండలో ఆరేసిన దుస్తులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్నా భోజన వంటలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి, హెచ్ఈ ఓ జనార్దన్ రెడ్డి, ఏఎన్ఎం ఇందిరా, సంయుక్త, ఆశ వర్కర్ లావణ్య, ఉపాధ్యాయులు మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఖాజా, దత్తాత్రేయ, శివ ప్రసాద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేశం అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదే శిస్తూ మరియు ప్రభుత్వం నుండి 1,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడికి ఘనంగా

### సన్మానం చేసిన కన్యకాపరమేశ్వరి ఆలయ (వైశ్య భవన్) అర్చకులు కొండంబోట్ల రాజుపంతులు దంపతులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి నూతన వైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్తాకు శుక్రవారం అమ్మవారి పూజ సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మాజీ ఓరావిట్టలు గుప్తా, త్యార్ల సాయి ప్రసాద్ గుప్తా, ముప్పిడి భైరవమూర్తి గుప్తా, మహిళ విభాగం నాయకులు పాల్గొనడం జరిగింది.



## విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని మైనారిటీ, గిరిజన , మరియు దళిత గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.పీహెచ్‌సీ మత్తమాల వైద్య అధికారి ఆదేశాల మేరకు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఎల్లారెడ్డి కార్యాలయం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.హాజరైన బృందం:ఈ శిబిరాన్ని నిర్వహించడానికి సామాజిక ఆరోగ్య అధికారి ,ఉప విభాగ అధికారి , మరియు పీహెచ్‌సీ మత్తమాల నుంచి ఆరోగ్య విస్తరణ అధికారి , మధ్య స్థాయి ఆరోగ్య ప్రదాత , సహాయక నర్సు మంత్రసాని , ఆశ కార్యకర్తలు సహా ఆరోగ్య సిబ్బంది బృందం పాఠశాలలను సందర్శించింది.శిబిరంలో జరిగిన అంశాలు: సాధారణ అనారోగ్యాలతో (రుగ్మతలు) బాధపడుతున్న విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. లి విద్యార్థులు నివసించే పాఠశాలల్లోని వంటశాల పరిశుభ్రతను, ఆహారం నాణ్యతను పరిశీలించారు. లి అదనంగా, విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత గురించి ఆరోగ్య విద్యను అందించారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి జి. ఠాగూర్, ఉప విభాగ అధికారి శ్రీ పాశం గోవిందరెడ్డి, పర్యవేక్షణ అధికారి శ్రీ జనార్ధన్ రెడ్డి, మధ్య స్థాయి ఆరోగ్య ప్రదాత సంతోష్, ఆరోగ్య కార్యకర్త ఇందిర, మరియు ఆశ కార్యకర్తలు సబిత, లావణ్య పాల్గొన్నారు.



## నిర్లక్ష్య డ్రైవింగ్ వలన ఒక వ్యక్తి మరణానికి కారణమైన నిందితుడికి 3 నెలల జైలు శిక్ష

### నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినంధించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఫిర్యాదుదారుడు కుమ్మరికుంట పరమేష్ నాగయ్య వయసు : 34 నివాసం బీ కండెబల్లూర్ గ్రామం, జుక్కల్ మండలం, తండ్రి అయిన కుమ్మరికుంట నాగయ్య వయసు : 70, తేదిబీ 14.08.2017 నాడు కండెబల్లూర్ గ్రామం నుండి జుక్కల్ గ్రామంకు కాలిబాటన నడుచుకుంటూ వెల్లుచుండగా, అదే సమయమున నింధితుడు అయిన మహమ్మద్ షామిమ తన కారు నెంబర్ ఎపీ-10--4574 (తెల్ల కలర్ టాటా ఇండిగో మాంజ) గల ధానిని అతివేగముగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి వెంకట్ గౌడ్ హోటల్ దగ్గర పిర్యాధీ నాన్నకి వెనకనుండి టక్కర్ ఇచ్చినాడు, పిర్యాధీ నాన్నకు రక్త గాయములు అయినవి, వెంటనే చికిత్స నిమిత్తము బాన్స్ వాడ హాస్పిటల్ కు తరలించగా, ఆసుపత్రిలో డ్యూటిలో వున్న డాక్టర్ గారు పరీక్ష చేసి మరణించినాడు అని తెలిపినాడు. నిందుతుడు తన కారును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ఫిర్యాధి తండ్రి అయిన నాగయ్య మరణానికి కారణమైనాడు, కావున అతని పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి జుక్కల్ ఎస్సై కి ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంబించడమైనది.కేసు విచారణంలో బాగంగా సాక్షులను విచారించి, చుట్టుప్రక్కల వారిని విచారించి సరియగు సాక్ష్యాలను సేకరించి నిందితుడు అయిన మహమ్మద్ షామిమ్ ను అరెస్ట్ చేసి తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది.ఈ కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి గౌరవ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు బిచ్కుంద న్యాయమూర్తి జె. వినీల్ కు



మార్ నింధితుడికి 3 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసు ను సక్రమంగా దర్యాప్తు చేసిన అప్పటి జుక్కల్ ఎస్సై ఏ. రవికుమార్, పోలీసు తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజేశ్ గౌడ్ ని, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత జుక్కల్ ఎస్ హెచ్ ఓ కె. నవీన్ చంద్ర, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ జె. రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ జి. సాయిలు లను జిల్లా ఎస్పీ అభినంది ంచారు.

# ఘనంగా పూలే వర్ధంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే వర్ధంతి సందర్భంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష,అంటరానితనంపై పోరాటం చేసి వెనకబడిన బడుగు,బలహీన వర్గాలకు హక్కులు,మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటాలకు స్ఫూర్తి పూలే ఆశయాలు,ఆలోచనా విధానం.మహిళలకు విద్యాదానం చేసిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాప శివరాములు,నీల నాగరాజు, కుంబాల లక్ష్మణ్,సిద్ధరాములు,వినోద్ నాయక్,సాయి కృష్ణ,కొత్తోళ్ల గంగారాం, సుశీల, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

శుక్రవారం రామారెడ్డి మండలం మొండి వీరన్న తాండా లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు జరుగుతున్న వరి నమూనాలను స్వయంగా తనిఖీ చేసి మాయిశ్చర్ శాతం (తేమ స్థాయి) ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి మాయిశ్చర్ శాతం ప్రభుత్వ సాధారణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలని,రైతులకు ఇబ్బందులు రాకుండా అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రంలో బరువులు, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సరిగా పనిచేస్తున్నాయా అని పరిశీలించారు.కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ సురేందర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ , ఉమ లత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## కాసిపేట గని పై అమ్మవారికి పూజలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా కాసిపేట ఒకటవ గని పై దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయం ఇదివరకే నాలుగు ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమాలు, అన్నప్రసాద కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కలవేన శంకర్, ఏరియా గుర్తింపు సంఘం నాయకులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహించే గని కార్మికులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కార్మికులు ఆలయం నిర్మించుకున్నారు అని అన్నారు. అమ్మవారి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా నేడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కార్మికులు, ఉద్యోగులు కార్మిక ప్రాంత ప్రజలు వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు..



## కార్యకర్తలతో మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక పై మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రత్యేక ఫోకస్ పెట్టారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే వ్యక్తుల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులతో చెన్నూరు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల ఖరారు ప్రక్రియలో భాగంగా చెన్నూరు, కోటపల్లి మండల నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి మండలాల్లో సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక పై సమగ్ర కసరత్తు కొనసాగుతోందని పార్టీ అభిప్రాయాలను ఆధారంగా మంచి నాయకత్వాన్ని ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఒకటిగా పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఘన విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు ఈ ఎన్నికలు గుర్తింపు గౌరవం పొందే మంచి అవకాశం ఉందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి మండలం అభివృద్ధిలో ముందుండాలని తాను ఆశిస్తున్నానని అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చెన్నూరు కోటపల్లి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఆమ్మా నీ వెంట నేనస్తున్నా



**ఆమ్మా నీ వెంట నేనస్తున్నా అని మానేరు వాగులో దూకి తల్లి ఆత్మహత్య తల్లి మృతిని తట్టుకోలేక కొడుకు మానేరువాగులో దూకి బలవన్మరణం**

**నీలగిరి వార్త వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో దారుణం ఘటన శుక్రవారం జరిగింది తల్లి మానేరు వాగు లో దూకిఆత్మహత్య చేసుకోగా తల్లి మృతిని తట్టుకోలేక అదే మానేరువాగులో కొడుకు దూకి బలవన్మరణానికి పాల్పడటం కల కలం రేపింది తల్లి కొడుకుల మృత్యు వాతతో తంగళ్లపల్లి లో విషాధం నింపింది. వివరాల్లోకి వెలితే తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మంచికట్ల లలిత దేవ రాజం దంపతులకు కు కొడుకు అభిలాష్ (33), కూతుర్లు, మౌనిక, మానసలు ఉన్నారు. ఇద్దరు కూతుర్లకు వివాహం జరిపించారు. దేవరాజు 8 ఏండ్ల క్రితం మురికి కాలువలో పడి మృతి చెందాడు. కొడుకు అభిలాష్క 2012లోకానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం 17వ పోలీస్ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. అభిలాషకు వివాహంచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. భర్త దేవరాజు మృతి చెందినప్పటి నుంచి కొంత అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో గురు వారం ఇంట్లోంచి వెళ్లిన లలిత రాజైన ఇంటికి చేరలేదు. శుక్రవారం ఉదయం తంగళ్లపల్లిపోలిస్ స్టేషన్లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఇంతలో సిరిసిల మానేరువాగులో గురు తెలియని మహిళా మృత దేహం.లభ్యమవ్వడంతో పోలిసులు చేరు కుని, వెలికి తీశారు. మృతి చెందిన మహిళ లలిత కావడంతో, లలిత మృతదేహంను చూసినకొడుకు అభిలాష్ బోరున విలపించాడు. పోలీసులు, స్థానికులు అందరూ చూస్తుండంగానే వారి ముందే అభిలాష్ మానేరువాగులోదూకాడు. అక్కడ ఉన్న ఎవరికి ఈత రాకపోవడంతో కాపాడే ప్రయత్నం చేయలేకపోయారు తల్లి లలిత కొడుకు అభిలాష్ మృత దేహాలను సిరిసిల్ల లోని ప్రభుత్వ దవా ఖానకు తరలించారు. తల్లి, కొడుకుల ఆత్మహత్యతో తంగళ్ల పల్లిలో విషాధం నిండింది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలిసులు తెలిపారు.

## సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు- జిల్లా ఎస్పి

**అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను తప్పక పాటించాలి.**

**నీలగిరి వార్త వేములవాడ**

సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని అన్నారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెముల , నుకలమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను రూరల్ సి.ఐ,ఎస్.ఐ లతో కలసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన శాభాష్ పల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

**పలువురు మాజీ ఉప సర్పంచులు**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం శాభాష్ పల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అభిమన్యు యాదవ్ మాజీ ఉప సర్పంచ్ లు తిరుపతి యాదవ్ లింగ మల్లేష్ నాంపల్లి పందుగ నాయకులు చంద్రగిరి మల్లేష్ అర్జున్ యాదవ్ శివ యాదవ్ జలంధర్ దేవయ్య నాగరాజు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు స్వాగతించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ ప్రదీప్, తదితరులు ఉన్నారు





## నేడు ఉచిత డయాబెటిక్ న్యూరోపతి శిబిరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

షుగర్ పేషెంట్స్‌లో నరాల బలహీనత గుర్తించే ప్రత్యేక పరీక్ష కామారెడ్డి జిల్లాలో మొట్ట మొదటిసారిగా, ఇంకా ఎవరూ చేయని విధంగా ?4250/- విలువైన డయాబెటిక్ న్యూరోపతి టెస్ట్ పూర్తిగా ఉచితం! అదనంగా ఉచిత రక్తపరీక్షలు: షుగర్ టెస్ట్,3 నెలల షుగర్ సరాసరి, గుండె పరీక్ష, కొలెస్ట్రాల్ పరీక్ష, మోక్ష హాస్పిటల్‌లో గోదాం రోడ్, కామారెడ్డి ఈ నెల 29 శనివారం సమయం: ఉ. 10 నుండి సా. 4 వరకు ఇంకో ఇంపార్టెంట్ విషయం: ఈ డయాబెటిక్ న్యూరోపతి టెస్ట్ ద్వారా విటమిన్ %బి%3 లోపం విటమిన్ %డి%12 లోపం డయాబెటిక్ ఫుట్ అల్సర్ వంటి సమస్యలు కూడా గుర్తించబడతాయి. ?? సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ 7036 2221000 మోక్ష హాస్పిటల్, గోదాం రోడ్, కామారెడ్డి నందు సంప్రదించగలరు..

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ కేంద్రంగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్ మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్తగా సమాజంలో కుల వివక్ష ఉండకూడదని అసమానతలు తొలగిపోయి మనుషులంతా సమానంగా జీవించాలని తెలియజేసారని అన్నారు. సత్య శోధక్ సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, కుల సంఘాల నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, గాజుల ప్రతాప్, బై రాజు శ్రీనివాస్, కదారి జీవన్, కుమార్, అంజనేయ గౌడ్, దుర్గయ్య, బండి శంకర్ గౌడ్, చంద్రమౌళి, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రంను జిల్లా ఎస్పీ ఆకస్మిక పరిశీలన

**ఎన్నికల శాంతిభద్రతల కోసం కట్టుదిట్టమైన పోలీస్ పర్యవేక్షణ**

**ఎఫ్ ఎస్ టిబిఎస్ ఎస్ టి బృందాల ద్వారా సమగ్ర తనిఖీలులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల తొలి విడత నామినేషన్ల సందర్భంగా భిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి, నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగాలని సూచించారు. ఎలాంటి అంతరాయం లేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని ఆదేశించారు.ఎన్నికల భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 25 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 5 స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు, 2 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, 3 అంతర్జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేయబడ్డాయి. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను కఠినంగా పర్యవేక్షిస్తూ, ఈ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రకాల చర్యలు తీసుకోబడుతున్నాయని ఎస్పీ తెలిపారు.



# ఆదర్శప్రాయం పూలే - బీసీ సంక్షేమ సంఘం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో పూలు సాగు చేసే (మాలి) కుటుంబంలో జన్మించారు అని అన్నారు. సామాజిక అసమానతలు మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం అంతులేని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్త మహిళా అభివృద్ధికి మార్గదర్శిగా నిలిచారు అని అన్నారు. పత్రికా రంగంలో దీనబంధు అనే పత్రిక నడిపి సేవలు అందించారని అన్నారు. బ్రాహ్మణ అగ్రకులాల పై చేసిన పోరాటం బిసి కులాల స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని బి.సి రిజర్వేషన్ల కోసం అలుపెరగని పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాయ రమేష్, మద్ది వేణుగోపాల్, వెంకటేష్, ప్రభాకర్, సారంగపాణి, ఓదెలు, గౌతం, ఆర్.టి.ఏ వేణు, రమేష్, వెంకన్న, కిరణ్, సుధాకర్ పలు కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కామారెడ్డికి ఒక్క ఎకరానికి ఒక చుక్క కూడా రాని కాళేశ్వరం జలాలు

## జాగృతి అధ్యక్షురాలు కవిత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాళేశ్వరం ప్రాజెక్టుతో కామారెడ్డి ప్రాంతంలోని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదని, ఈ విషయం చెబితే బీఆర్ఎస్ వాళ్లు నా మీద నోరు వేసుకొని పడిపోతారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో ఇక్కడి ప్రాంతానికి ఉపయోగం లేకపోవడంతో ఈ ప్రాజెక్టు పనులను కొనసాగిస్తారా. .?ప్రత్యామ్నాయంగా కామారెడ్డికి నీళ్లు తెస్తారా..అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్యాకేజీ 21, 22 ద్వారా కాంట్రాక్టర్లకే డబ్బులు వచ్చాయి తప్పితే ప్రజలకు మేలు మాత్రం శూన్యమేనన్నారు. నన్ను కుట్ర చేసి కుటుంబం నుంచి దూరం చేశారని, ఈ విషయంలో చాలా బాధపడ్డానని, నన్ను పంపించిన వారు శునకానందం పొందారని, మరో కుటుంబమైన నా తెలంగాణ కోసమే ధైర్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో మొదటి ద్రోహి బీజేపీ, రెండో ద్రోహి కాంగ్రెస్ అన్నారు. మా కుటుంబం ఉద్యమం, రాజకీయం అనే కమిట్మెంట్ ఉన్న కుటుంబం అన్నారు. ప్రజలను, కుటుంబాన్ని వేర్వేరు చూసే పరిస్థితి లేదన్నారు. నన్ను కుటుంబం నుంచి దూరం చేసే కుట్రలో సస్పెండ్ చేయించారన్నారు. అందుకు బాధగా ఉందని, సస్పెండ్ చేయించిన వారు శునకానందం పొందవచ్చు కానీ మరో కుటుంబం అనుకునే తెలంగాణ కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు. నేను జైల్లో ఉన్నప్పుడు నా పిల్లల కన్నా కూడా మా అమ్మ ఆరోగ్యం గురించే ఎక్కువ బాధపడ్డా అన్నారు. తెలంగాణ అనే మరో కుటుంబం నాకు ఉందని, వారి కోసం ధైర్యంగా పనిచేస్తా అన్నారు. ఇక కామారెడ్డికి చాలా ప్రత్యేకత ఉందని, ఇక్కడ నుంచే కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. ఇక్కడి లీడర్లు చెబితే నమ్మరని కర్ణాటక సీఎం సిద్ధిరామయ్యను తీసుకొచ్చి హామీలు ఇప్పించారన్నారు. కానీ అదే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ బీసీలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు వాళ్ల మాటలు నమ్మి గెలిపించారని గుర్తు చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహం, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళ టీచర్ దినోత్సవం చేసేలా చేశామని తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ యధావిధిగా అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. మా పోరాటం ఫలితంగా మేము మూడు బిల్లులు అడిగితే రెండు బిల్లులు తెచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ రెండు బిల్లులు కూడా రాష్ట్రపతి వద్ద ఆగిపోయాయన్నారు. ఆ తర్వాత మేము రైల్ రోకో చేస్తామని వార్నింగ్ ఇస్తే మళ్లీ ఆర్డినెన్స్ తెచ్చారన్నారు. కానీ ఆ ఆర్డినెన్స్ కూడా గవర్నర్ వద్దే ఆగిపోయిందన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో జాగృతి ముందుంటుందన్నారు. కాంగ్రెస్ ఎంబీసీలకు మినిస్ట్రీ ఇస్తామని ప్రకటించి దాని జోలికి కూడా



పోలేదన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు ఇచ్చిన ఫ్రీ కరెంట్ బంద్ పెట్టారని, 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వాళ్లకు ఫీజు రీయింబర్స్ మెంట్ అన్నారని, ఇప్పుడు ఫీజు చెల్లించకపోవటంతో బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బాధ పడుతున్నారన్నారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్నారని అదెక్కడా లేదన్నారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లతో బడ్జెట్ పెడతామని చెప్పారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ఏడాదిలో బీసీలకు 9 వేల కోట్లే బడ్జెట్ పెట్టిందని, అందులో సగం మాత్రమే ఖర్చు చేశారన్నారు. రెండో ఏడాది 11 వేల కోట్లు బడ్జెట్ పెడితే కనీసం పావు వంతు కూడా ఖర్చు చేయలేదన్నారు. కనీసం రాజీవ్ యువ వికాసం లోనైనా పెద్ద ఎత్తున బీసీలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎంబీసీ లకు కార్పొరేషన్ అన్నారని, దాని ఊసే లేదన్నారు. అన్ని కులాలకు ఫెడరేషన్లు అని చెప్పి ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని బీసీ ద్రోహిగా మేము ఇప్పటికే ప్రకటించామన్నారు. ఆయన ఇప్పటి వరకు కూడా ప్రధాని మోడీకి ఈ అంశంపై ఒక్క లేఖ రాయలేదన్నారు. అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకెళ్లలేదని, ఢిల్లీలో రెండు సార్లు ధర్నా చేస్తే రాహుల్ గాంధీ కూడా రాలేదన్నారు. వాళ్ల ధర్నాల కారణంగా నెట్ రిజల్ట్ జీరో ఉందన్నారు. ఇంత అర్జెంట్ గా పంచాయితీ ఎన్నికల అవసరమేముంది.? రాష్ట్రంలో ఇంత అర్జెంటుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాతే ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో జయలలిత 9 ఏళ్లు ఎన్నికలను ఆపి రిజర్వేషన్లు సాధించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ కు బీసీలకు న్యాయం చేయాలని లేదని

# వైసీపీ నుండి టీడీపీలో చేరిక

**మంత్రాలయం, నవంబర్ 28 (నీలగిరి వార్త)**

మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసీపీకు చెందిన నాయకులు బోయ కోసిగి హనుమంతు, కోసిగి రోగప్ప,శివ, యాగంటి పాలప్ప ఈరోజు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ సోదరుడు మంచాల సొసైటీ అధ్యక్షుల రామకృష్ణారెడ్డి, మంత్రాలయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారి స్వగృహంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ లో మాకు తగిన గుర్తింపు ఇవ్వలేదని, పార్టీ సంక్షేమ కార్యక్రమాలు కేవలం టీడీపీతోనే సాధ్యమని, మంత్రాలయం నియోజక అభివృద్ధి రాఘవేంద్ర రెడ్డి తోనే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రచ్చుమరి గ్రామానికి చెందిన హుస్సేనీ, మూలింటి వెంకటేష్, బండ్రాళ్ళ నరసింహులు, పోలి శివ, లింగమయ్య, మజ్జిగ వీరేశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఆదాయ వనరులు లేని జిల్లాను ఇస్తారా

## వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్

**మార్కాపురం నవంబర్ 28**

**నీలగిరి వార్తా ప్రతినిధి.**



ఎలాంటి ఆధాయ వనరు లేని మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం శోచనీయమని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం నాడు ఒక ప్రకటన లో విమర్శించారు. ఈ సందర్బంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడు తూ.కొత్త జిల్లా ఏర్పాటుతో వాటి పరిధిలోని ప్రాంతాలంతా పురోగతి సాధించేలా. ఉండాలని ఆయన అన్నారు. ఇందుకోసం మంచి ఆధాయమిచ్చే ప్రాంతాలను కూడా కొత్త జిల్లాలలో కలపాలని ఆయన అభిప్రాయపడ్డారు.కొత్త జిల్లా మార్కాపురంలో శ్రీశైలంను కలప కపోగా. దర్శి,దొనకొండను కూడా కలపకుండా మరింత అన్యాయం చేశారని ఆయన విమర్శించారు.కొత్త జిల్లా వల్ల కొన్ని వర్గాలకే మేలు జరిగేలా! కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక వనరులను అందించే ప్రాంతాలను కలపకుండా మార్కాపురం జిల్లాను కూటమి సర్కార్ ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. కనీసం దర్శి,దొనకొండ ప్రాంతానైనా మార్కాపురం జిల్లాలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి ఈ జిల్లా వాసుల పట్ల కూటమి సర్కార్ వివక్ష చూపినట్లవుతుందని ఆయన విమర్శించారు.

# ప్రజలకు ఆరోగ్యని రక్షగా ఇచ్చే ప్రభుత్వం జగన్ ప్రభుత్వం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రజల ఆరోగ్యం కోసం తెచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేస్తూ ప్రజలకు అన్యాయం చేసేది కూటమి పరిపాలన అని వైసిపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ అన్నారు కొవ్వూరు పట్టణం లో వైసిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం ప్రజా ఉద్యమం కోటి సంతకాల కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ కొవ్వూరు నియోజకవర్గం పరిశీలకులు గిరిజాల బాబు నియోజకవర్గంలో నుంచి వైసిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టిందని వాటిలో ఐదు మెడికల్ కళాశాలకు ప్రారంభమయ్యాయి అని చంద్రబాబు అధికారంలో వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దాన్ని అడ్డుకోవడం



కోసం వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమ కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి ప్రైవేటుపరం చేసి తన సొంత ఖాతాను పెంచుకునే దిశగా చంద్రబాబు పాలన కొనసాగుతుందనికోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజా వ్యతిరేకతను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం. కొవ్వూరు నియోజకవర్గం లో సుమారు 50, నుండి 60 వేల వరకు సంతకాల సేకరణ 90% పూర్తయిందని డిసెంబర్ ఐదో తారీఖున సంతకాల సేకరణ పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేస్తారని వెంకయ్య నాయుడు విద్యా వైద్యం ఉచిత ఉండాలి కానీ మిగిలిన పథకాలు కాదని తెలిపిన వారికి మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయటం తప్పని చంద్రబాబుకు తెలియచేయాలన్నారు ముందు తరాలకు తరగని ఆస్తిగా మెడికల్ కళాశాల ఇవ్వాలని దానికి అందరూ సమరయోధులు లాగా కదలి కోటి సంతకాలు సేకరించాలని అన్నారు. మొందా తుఫాన్ తో నష్టపోయిన రైతులు ఇటువంటి ధాన్యాన్ని తీసుకువచ్చిన కొనుగోలు చేసి వెంటనే డబ్బులు చెల్లించాలని అన్నారు. ఆయన అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రభుత్వ ఆస్తులను దారతత్వం చేస్తున్నారని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై కోటికసంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్ కి అందజేస్తామని ప్రతి సంతకానికి పేరు ఫోన్ నెంబరు తీసుకుంటున్నామని కోటి సంతకాల కార్యక్రమం జరుగుతుందన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తూ 12 వినతి పత్రాలను శాసనసభ్యులకు అందజేశారు. పింఛన్లు కొరకు, ట్రై మోటార్ సైకిల్ ఇప్పించాలని, రెవిన్యూకు సంబంధించి సమస్యలు పై పలువురు వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యల పరిష్కార దిశగా శాసనసభ్యులు అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బేతిన నారాయణ ఏఎంసీ డైరెక్టర్లు కొప్పాకు విజయకుమార్ జొన్న బాలకృష్ణ జనసేన పార్టీ నాయకులు పెరుగు సాంబశివ కూటమి నాయకులు పాల్గొన్నారు.




# అన్నదాత సంక్షేమానికి ప్రాధాన్యం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కుమారదేవం అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు రైతన్న సేవలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఇంటింటా ప్రచారం భాగంగా కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి శుక్రవారం గ్రామంలో రైతు ల ఇంటింటికి వెళ్లి సీఎం సందేశ కర పత్రాన్ని రైతులకు అందజేసి రైతులకు కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం గురించి వివరి ంచరు రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నా యని అడిగి తెలుసుకున్నారు మరియు వ్యవసాయ శాఖ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను శాసనసభ్యులు ప్రారంభించారు అనంతరం కుమారదేవం గ్రామంలో షేక్ సత్తార్ భీ అనువారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరు కాబడిన రూ. 30, 786/- చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ . పథక ప్రయోజనాలు, అర్హ తలు మరియు రైతులకు అందుతున్న నిధుల వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేశామని . రైతు క్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని ప్రతి అర్హులైన రైతుకు పీఎం కిసాన్ లబ్ధి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ స్థాయి అవగాహన కార్యక్రమాలతో ఎవరూ లబ్ధి కోల్పోకుండా చూడడం రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అన్నారు. రైతు లుకి అండగా కూటమి ప్రభుత్వం ఉంటు ందని అన్నారు ఈ కార్యక్రమంలో ద్విస భ్య కమిటీ సభ్యులు కంత మణి రామకృష్ణ జొన్నలగడ్డ




సుబ్బారాయ చౌదరి ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ ఆరికిరేవుల సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్ గండి పోచమ్మ తల్లి ఆలయ ఛైర్మన్ కందుల సత్య నారాయణ తెలుగుదేశం పార్టీ కోవూరు మండల వైస్ ప్రెసిడెంట్ ఏరుబండి వీర వెంకట్రావు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ బొడ్డు కేశవ ఏడి శ్రీనివాస్ ఏవో గంగాధర్ కూటమి నాయకులు పాల్గొన్నారు

# చంద్రబాబు అభిమాని సింహాచలం పాదయాత్ర

## కూటమి ప్రభుత్వం అధికారం కొరకు మొక్కు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం(చిన్న తిరుపతి) నుండి సింహాచలం నరసింహస్వామి వారి దేవస్థానం వరకు కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాదయాత్ర చేస్తానని మొక్కుకున్న మాజీ జెడ్పిటిసి లక్ష్మీరమణి టిడిపి వారి కుమారుడు సంజీవ్ చౌదరి పాదయాత్రను ఈనెల 20వ తారీఖున ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి పాదయాత్ర ప్రారంభించారు. శుక్రవారం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామం నుండి పాదయాత్ర కొనసాగించారు. మాజీ మున్సిపల్ ఛైర్ సూరపనేని చిన్ని మాజీ జెడ్పిటిసి గారపాటి శ్రీదేవి కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏ రామకృష్ణ దొమ్మేరు సొసైటీ ఛైర్మన్ గారపాటి రామకృష్ణ తెలుగుదేశం నాయకులు ఎలమర్తి రాంబాబు పాదయాత్రకు సంఘీభావం తెలిపి దొమ్మేరు నుండి కొవ్వూరు వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. చంద్రబాబు అభిమాని లక్ష్మి రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో గెలవాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని రాక్షసి పాలన పోయి రామరాజ్యం రావాలని ఆ దేవున్ని కోరుకున్నానని నా కోరిక నెరవేరిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని ఆమె తెలియజేశారు.

